

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


**అక్షర్ అద్భుతః.. బౌండరీ వద్ద కళ్లు చెదిరే క్యాచ్**




సంపుటి : 14 | సంచిక : 67 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 07-03-2026 | పేజీలు :12 | వెల :03/-


# మూసీ రివర్ ప్రాజెక్టులో ఎవరికీ నష్టం జరగదు: సీఎం రేవంత్ రెడ్డి

- రేడియల్ రోడ్2 ఇంటర్‌చేంజ్‌కు శంకుస్థాపన
- కొత్వాలగూడలో ఎకో పార్క్ ప్రారంభం
- నిర్వాసితులకు సరైన నష్టపరిహారం, ఇళ్ల హామీ



మారుతున్న కాలానికి అనుగుణంగా రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి ప్రణాళికల్లో నిర్వాసితులు ఎవరికీ నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులో ఎవ్వరినీ అనాధలను చేయబోమని, భూమి లేదా ఇల్లు కోల్పోయిన వారికి సరైన నష్టపరిహారం అందించి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. బుద్వేల్ లేఅవుట్‌తో అనుసంధానించే రేడియల్ రోడ్2 ఇంటర్‌చేంజ్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం కొత్వాలగూడలో ఏర్పాటు చేసిన ఎకో పార్క్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ మూసీ నది ప్రస్తుతం మురికితో నిండిపోయిందని, కాలానికి అనుగుణంగా నగర అభివృద్ధి ప్రణాళికలు మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పేదల సమస్యలను దృష్టిలో ఉంచుకుని అందరిని ఒప్పించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ అభివృద్ధిలో స్థానికులను భాగస్వాములుగా చేస్తామని, భూములు కోల్పోయిన వారికి అదే నియోజకవర్గాల్లో ప్రభుత్వ భూముల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి అందిస్తామని హామీ ఇచ్చారు. కొందరు భూములు కోల్పోయినా వారికి తగిన నష్టపరిహారం ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.


# ఏపీలో 13 ఏళ్ల లోపు వారికి సోషల్ మీడియా బ్యాన్ –చంద్రబాబు



అమరావతి : ఏపీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవద్దనే సంకల్పానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నారు. స్వప్రయోజనాల కోసం సాంకేతికతను ఉపయోగించుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చని , దానికి బానిసై చెడుకు ఉపయోగిస్తే నాశనమవుతారని అన్నారు. 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్ చేస్తే బాగుంటుందని సూచన వచ్చిందని, వారికి సోషల్ మీడియా అందుబాటులో లేకుండా చేసే కార్యక్రమానికి 90 రోజుల్లో శ్రీకారం చుడతామని, 13-16 ఏళ్ల లోపు వారికి ఏం చేయాలన్నదానిపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా అన్ని పథకాలు కొనసాగిస్తున్నామని, వచ్చే ఏడాదికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని వెల్లడించారు.


# సముద్ర గర్భ బ్రహ్మాస్త్రం 'మార్క్ 48 టోర్పిడో'

ఇరాన్ నౌకను ముంచింది ఇదే



వాషింగ్టన్, మార్చి 5: 'సబ్‌మెరైన్‌తో శత్రు యుద్ధ నౌక ధ్వంసం..' ఎప్పుడో రెండో ప్రపంచ యుద్ధంలో ఇలాంటి దాడి గురించి విన్నాం. మళ్లీ ఇప్పుడు ఇరాన్–అమెరికా యుద్ధంలో కొన్ని దశాబ్దాల తర్వాత అగ్రరాజ్యం అలాంటి దాడి ఇరాన్ నౌకపై చేసింది. హిందూ మహాసముద్రంలో కొన్ని వేల మైళ్ల దూరంలో ఉన్న ఇరాన్ యుద్ధ నౌకపై నీటి దిగువన మోహరించి ఉన్న అమెరికా జలాంతర్గామి నుంచి సముద్రగర్భ బ్రహ్మాస్త్రంలాంటి 'మార్క్ 48 టోర్పిడో'ను ప్రయోగించి శత్రునౌకను తుత్తునియలు చేసింది.

# తెలంగాణ నూతన గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లా



కేంద్ర ప్రభుత్వం పలు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించింది. గవర్నర్ల నియామకం, బదిలీలపై గురువారం రాష్ట్రపతి భవన్ ఒక ప్రకటన విడుదల చేసింది. పశ్చిమ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ తన పదవికి రాజీనామా చేయడంతో ఈ మార్పులు చోటుచేసుకున్నాయి. బోస్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. తెలంగాణ కొత్త గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లా నియమితులయ్యారు. శివ ప్రతాప్ శుక్లా ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఉత్తరప్రదేశ్ కు చెందిన శుక్లా 2014 ఎన్డీఏ కేబినెట్ లో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి గా పనిచేశారు. ప్రస్తుతం తెలంగాణ గవర్నర్ గా ఉన్న జిష్ణుదేవ్ వర్మ ను కేంద్రం మహారాష్ట్ర గవర్నర్ గా నియమించింది. 2024 జులై 31 నుంచి జిష్ణుదేవ్ వర్మ ఏడాదిన్నర పాటు తెలంగాణ గవర్నర్ గా విధులు నిర్వర్తించారు. తెలంగాణతో పాటు మరికొన్ని రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు మార్పులు చేశారు.

# పశ్చిమాసియాలో టెన్షన్



చల్లారని యుద్ధ మంటలు. తాజా పరిస్థితులపై డబ్ల్యూహెచ్ఓ తీవ్ర ఆందోళన. మధ్యవర్తిత్వానికి సిద్ధం చైనా. ఆరో రోజూ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు. అమెరికా–ఇజ్రాయిల్, ఇరాన్ దాడులు.. ప్రతిదాడులు. మధ్యప్రాచ్యంలో యుద్ధ జ్వాలలు చల్లారటం లేదు. ఒకవైపు ఇజ్రాయిల్, అమెరికా దాడులు.. మరోవైపు ఇరాన్ ప్రతిదాడులతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత తీవ్రమవు తున్నాయి. ఆరో రోజు కూడా అదే పరిస్థితి కొనసాగింది. ఇది ప్రపంచ దేశాలను ఆందోళనకు గురి చేస్తున్నది. తాజాగా ఇరాన్ ఇజ్రాయిల్ వైపు అనేక క్షిపణులను ప్రయోగించింది. అమెరికా యుద్ధనౌకపై ఇరాన్ దాడిచేసి ప్రతీకారం తీర్చుకున్నట్టుగా తెలుస్తోంది.

# రూ.5,000 కోట్ల నష్టం



పశ్చిమాసియా సంక్షోభంతో భారతీయ ఔషధ పరిశ్రమపై అంచనా.. మిడిల్ ఈస్ట్‌లో ప్రస్తుతం నెలకొన్న సంక్షోభం.. దేశీయ ఔషధ పరిశ్రమకు భారీ నష్టాలనే తెచ్చిపెట్టేలా ఉన్నది. ఫార్మెక్సిల్ అంచనాల ప్రకారం.. పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా సరుకు రవాణాకు అడ్డంకులు ఏర్పడుతున్నాయని, దీంతో భారతీయ ఔషధ పరిశ్రమకు రూ. 2,500–5,000 కోట్ల మేర నష్టాలు వాటిల్లవచ్చని చెప్తున్నారు. ప్రస్తుతం భారతీయ ఔషధ ఎగుమతుల్లో గల్ఫ్ సహకార మండలి (జీసీసీ)లోని దేశాల వాటా 5.58 శాతంగా ఉన్నది. 'మాకు అందిన తాజా వివరాల ప్రకారం మిడిల్ ఈస్ట్‌కు భారత్ నుంచి జరుగుతున్న ఔషధ ఎగుమతులు ఏటేటా పెరుగుతున్నాయి. 2020–21లో ఫార్మాస్యూటికల్స్ ఎగుమతుల విలువ 1,320.44 మిలియన్ డాలర్లుగా ఉన్నది. అయితే 2024–25లో ఇది 1,749.68 మిలియన్ డాలర్లకు పెరిగింది' చైర్మన్ నమిత్ జోషి తెలిపారు.

# మీసేవ వాట్సాప్ సేవలకు విశేష స్పందన





హైదరాబాద్, మార్చి 5
నిరుడు నవంబర్‌లో ప్రారంభించిన మీసేవ వాట్సాప్ సేవలకు విశేష స్పం దన లభిస్తున్నదని, గడచిన మూడు నెలల్లో 8 లక్షలకుపైగా లావాదేవీలు నమోదైనట్టు అధికారులు తెలిపారు. తాజాగా విద్యార్థులు టెన్త్ హాల్ టికెట్లు పొందే సేవలు కూడా అందుబాటులో ఉన్నట్టు, మొదటిరోజే 30 వేలమంది విద్యార్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని పేర్కొన్నారు.


# ఇరాన్ ఆక్రమణ టైం వేస్ట్ పని –డోనాల్డ్ ట్రంప్



న్యూయార్క్: ఇరాన్‌ను ఆక్రమించాలన్న ఉద్దేశం తమకు లేదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. సమయం వృధా తప్ప, దాంట్లో ఏమీ లేదన్నారు. అమెరికా బలగాలను ఇరాన్‌కు పంపే ఆలోచన లేదన్నారు. ఎన్‌బీసీ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అమెరికా–ఇజ్రాయెల్ దళాలు.. గత శనివారం నుంచి ఇరాన్‌పై దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. ఆ వార్‌లో ఇప్పటికే వేల మంది చనిపోయారు. క్షిపణులు, డ్రోన్లతో ఇరు దళాలు విరుచుకుపడుతున్నాయి. అయితే భూతల యుద్ధం చేపట్టేందుకు బలగాలను ఇరాన్‌కు పంపాలన్న ఆలోచన తమకు లేదని ట్రంప్ అన్నారు. అలా చేస్తే సమయం వృధా చేయడమే అవుతుందని, ఇరాన్ అన్నీ కోల్పోయిందని, ఆ దేశం నేవీ కూడా పూర్తిగా దెబ్బతిన్నదని, ఆ దేశం అన్నీ కోల్పోయిందని ట్రంప్ అన్నారు.

# రాంకీకి 1,401 కోట్ల ఆర్డర్

ప్రముఖ మౌలిక సదుపాయాల సంస్థ రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ మరో భారీ ప్రాజెక్టును దక్కించుకున్నది. మహారాష్ట్ర ఇండస్ట్రియల్స్ టౌన్‌షిప్ లిమిటెడ్ నుంచి రూ. 1,401.84 కోట్ల విలువైన కాంట్రాక్టు లభించిందని పేర్కొంది.



## క్రమశిక్షణతో చదివి జిల్లాకు కీర్తి తీసుకురావాలి: కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

**ప్రభుత్వ నర్సింగ్ కళాశాల బస్సును ప్రారంభించిన ఎంపీ, జిల్లా కలెక్టర్**

**ఎంపీ ల్యాడ్స్ నిధులతో బస్సు మంజూరు**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

తల్లిదండ్రులు పడే కష్టాలను గుర్తించి, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి కర్నూలు జిల్లాకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని కిసాన్ ఘాట్ వద్ద గల ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ఎంపీ నిధుల (వీూాాణూ) నుండి మంజూరైన నూతన బస్సును జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరితో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. హామీని నిలబెట్టుకున్నాం..ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. తాను ఎంపీగా గెలిచిన తర్వాత నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తనను కలిసి గ్రామీణ ప్రాంత విద్యార్థుల రవాణా కష్టాలను వివరించారని గుర్తుచేశారు. ఆ రోజు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు చేసి, బస్సును అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ విద్యార్థులు రవాణా సౌకర్యాన్ని జాగ్రత్తగా వినియోగించుకుంటూ, చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే కర్నూలు మెడికల్ కళాశాలకు కూడా బస్సు అవసరమని తన దృష్టికి వచ్చిందని, వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించి బస్సు ఇప్పిస్తానని భరోసా ఇచ్చారు. క్లినికల్ ట్రైనింగ్‌కు ఎంతో ఉపయోగకరం: కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మాట్లాడుతూ.. నర్సింగ్ విద్యార్థులు క్లినికల్ ట్రైనింగ్ కోసం, ఇతర విద్యా సంబంధిత పనుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంటుందని, ఈ బస్సు వారికి ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వృత్తిలో రాణించాలని సూచించారు. పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.చంద్రశేఖర్, సిపిఓ భారతి, డిఎంహెచ్ఓ డా.భాస్కర్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ పద్మావతి, తదితర అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంతోనే మెరుగైన సేవలు:సూపర్వైజర్ కవిత



**మహానంది, పల్లె వెలుగు**

అంగన్వాడి కార్యకర్తలు ఆరోగ్యకరంగా ఉంటేనే మెరుగైన సేవలు అందిస్తారని మండల సూపర్వైజర్ తోట కవిత పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ..అంగన్వాడీ కార్యకర్తల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరోగ్య పరీక్షలు నిర్వహించామన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్యం కేంద్ర సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్లు తెగి రోడ్డు మీద పడడం వలన ట్రాఫిక్ జామ్





**బేతంచెర్ల పల్లెవెలుగు ప్రతినిధి (మార్చి 6):-**

బేతంచెర్ల పట్టణం నుండి బనగాన పల్లెకు పోవు రహదారి లో ఉన్న చెలిమ దగ్గర రోడ్డు సమీపంలో భారీ ఎత్తున మంటలు చెల రేగాయి. ఆప్రాంత మంతయు దట్టమైన పొగ అల్లుకు పోయింది. ఎగిసి పడిన మంటల వల్ల కరెంట్ తీగలు తెగి పడ్డాయని డ్రైవర్లు భయాందోళనకు గురై వాహనాలను ఆపారు.ట్రాఫిక్ జామ్ అయ్యింది. బేతంచెర్ల మండల స్థాయి అధికారులు ఈ విషయంను విద్యుత్ అధికారులకు తెలిపారు. బేతంచెర్ల మండల విద్యుత్ అధికారి శ్రీనివాసులు వెంటనే స్పాట్ కు బయలు దేరి అక్కడున్న విద్యుత్ లైన్ తీగలను పరిశీలించి, విద్యుత్ తీగలను సరిచేశారు.అంతటితో సమస్య పరిష్కారమయ్యింది.

# నంద్యాలలో ఘనంగా టీడీపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పుట్టినరోజు వేడుకలు

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ద్వితీయ కుమారుడు, టీడీపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పుట్టినరోజు వేడుకలు నంద్యాల పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. నంద్యాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభిమానుల కోలాహలం మధ్య ఫయాజ్ కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. పుట్టినరోజును పురస్కరించుకుని నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ తన పుట్టినరోజు వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించిన నంద్యాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మరియు అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "మా నాన్నగారు, గౌరవ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అడుగుజాడల్లో నడుస్తూ, నంద్యాల ప్రజలకు సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు . ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల ప్రేమే నాకు శ్రీరామరక్ష అని తెలిపారు ". ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, యువతను భాగస్వాములను చేస్తూ తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని ఫయాజ్ తెలిపారు. నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి, అలాగే పేద ప్రజల సంక్షేమానికి తమ కుటుంబం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఈ పుట్టినరోజు తనకు మరింత బాధ్యతను గుర్తు చేసిందన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువ నాయకత్వంలో ఫయాజ్ గారు పార్టీ బలోపేతానికి మరియు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, పార్టీ అనుబంధ విభాగాల నేతలు మరియు ఫరూక్ అభిమానులు పాల్గొని ఫయాజ్ కి ఘనంగా సన్మానం చేశారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు








**అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు .**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు 2026 లో భాగంగా ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఉత్తర్వులతో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నేడు జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలోని గురురాజా,భాష్యం, నలంద, చైతన్య మొదలగు స్కూల్ విద్యార్థులను ఆహ్వానించి వారికి పోలీస్ వారు ప్రతిరోజు వారి విధులలో భాగంగా ఉపయోగించే ఆయుధాలను వాటి పనితీరు గురించి విద్యార్థులకు సవివరంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు మాట్లాడుతూ 2026 అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఓపెన్ హౌస్ (ఆయుధాల ప్రదర్శన) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు, చిన్నపిల్లలపై జరిగే అఘాయిత్యాలు, కొత్త చట్టాలు ముఖ్యంగా ఫోక్సో చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు మాదకద్రవ్యాల దుర్వినియోగం వాటిని వినియోగించడం వలన కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించడం జరిగింది. నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని స్కూళ్లను మరియు కళాశాలను శక్తి టీం బృందాలు సందర్శించి శక్తి యాప్ పై అవగాహన కల్పించడంతో పాటు శక్తి యాప్ యొక్క ప్రాముఖ్యత,ప్రయోజనాల గురించి, సమాజంలో మహిళలు చిన్నపిల్లలపై జరిగే అఘాయిత్యాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ క్రైమ్ నేరాలు,బాల్యవివాహాలు, రోడ్డు ప్రమాదాలు, ఫోక్సో చట్టాలు, కొత్త చట్టాలపై మరియు మహిళల భద్రత, మహిళా సాధికారతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.సైబర్ క్రైమ్ నేరాలపై సంబంధిత అధికారులు వారి సిబ్బంది సహాయంతో విద్యార్థులకు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్ నేరాలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించడంతో పాటు ఎవరైనా సైబర్ క్రైమ్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందవచ్చునని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ తో పాటు మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం , రిజర్వు ఇన్స్పెక్టర్ మంజునాథ్, ఆర్.ఎస్.ఐ ఉమామహేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, ఏ ఆర్ సిబ్బంది, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులకు పారిశుద్ధ్యపు సెగలు







**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 6:**

ఇంటి పన్నులు, కుళాయి పన్నులు వెంటనే చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలని కోరుతూ ప్రజలకు అధికారులు చేస్తున్న విజ్ఞప్తులను గురించి ప్రజలు పట్టించుకోవడం లేదు. గ్రామాలలో సమస్యలను తీర్చకుండా ఉంటే పనులు ఎలా చెల్లించాలి అంటూ అధికారులను ప్రజలు నిలదీసే పరిస్థితులు ఏర్పడుతూ ఉన్నాయి. బండి ఆత్మకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గాయత్రి శుక్రవారం ఈర్నపాడు గ్రామాన్ని సందర్శించిన నేపథ్యంలో ఇలాంటి పరిస్థితులే ఎదుర్కోవాల్సి వచ్చింది. గ్రామంలో ఇంటి పన్ను త్వరగా చెల్లించాలని ఎంపీడీవో గాయత్రి మహిళలకు విజ్ఞప్తి చేశారు. ఎంపీడీవో చేసిన విజ్ఞప్తి పట్ల అక్కడ మహిళలు నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులను గురించి ఎవరు పట్టించుకోవడంలేదని ఐదు రోజులు పైబడి నుండి కాలువలలోని కూడికను తొలగించడం లేదని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలు తీర్చకుంటే పనులు ఎందుకు కట్టాలంటూ మహిళలు ఎంపీడీవో ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామంలో పారిశుధ్య పనులను చేయించడం జరుగుతుందని ఎంపీడీవో చెప్పినప్పటికీ అక్కడ మహిళలు వినకపోవడంతో ఎంపీడీవో అక్కడి నుండి వెనుతిరగాల్సి వచ్చింది. తర్వాత ఎంపీడీవో కడమల కాలువ గ్రామాన్ని సందర్శించి పన్ను వసూళ్లను ముమ్మరం చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ గ్రామంలో కూడా పారిశుద్ధ్య పనులను చేపట్టడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాలుగు రోజుల క్రితం బండి ఆత్మకూరులో పన్ను వసూళ్లకు వెళ్లిన అధికారులకు ఇలాంటి అనుభవమే ఎదురయ్యింది. పుల్లమ్మ అనే మహిళ ఇంటి పన్ను చెల్లించాలని సచివాలయ సిబ్బంది ఆమె ఇంటికి వెళితే తేల్చి చెప్పింది. తమ ప్రాంతంలో సంవత్సరం నుండి డ్రైనేజీ కాలువను గూర్చి వేయడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని, సమస్యను పరిష్కరించనప్పుడు మీకు ఎందుకు పన్ను కట్టాలి అంటూ ఆ మహిళ నిలదీయడంతో అధికారులు వెను తిరిగారు. **ఎన్నాళ్ళీ ఇన్చార్జి అవస్థలు...** మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు కడమల కాల్వ గ్రామాలలో ఇన్చార్జిలే కార్యదర్శులుగా పనిచేస్తూ ఉన్నారు. ఈ రెండు గ్రామాలలో పనిచేస్తున్న కార్యదర్శులు ఇతర గ్రామాలకు పదోన్నతి పై వెళ్లిపోయారు. ఈర్నపాడు గ్రామపంచాయతీకి సోమయాజుల పల్లె కార్యదర్శిని, కడమల కాలువకు వెంగల్ రెడ్డి పేట కార్యదర్శి ఇన్చార్జిగా నియమించారు. దాదాపు నాలుగు నెలల కాలం నుండి రెండు పంచాయతీలలో ఇన్చార్జిలే కాలం నెట్టుకుంటూ వస్తూ ఉన్నారు. అదీకాక రెండు సమస్యాత్మక గ్రామాలు కావడంతో, పన్నువసుళ్ల తో పాటు వివిధ సర్వేలు నిర్వహించడం కూడా కష్టసాధ్యంగా మారింది. గతంలో కార్యదర్శులుగా పనిచేసిన వారి స్థానంలో కొత్తగా కార్యదర్శులను నియమించకపోవడంతో పాటు, ఇతర గ్రామాల కార్యదర్శులను ఇన్చార్జిలుగా వేయటం వల్ల అదనపు విధులతో వీరిద్దరూ అల్లాడిపోతున్నారు. మార్చి 15 తేదీ లోపల ఇంటి పని వస్తువులు 100% పూర్తి చేయాలన్న అధికారులు లక్ష్యాన్ని నిర్ణయించడంతో కార్యదర్శులు పన్నువసూళ్లలో పడి మునిగి తేలుతున్నారు.

# విశ్వనగర్ సమస్యలను పరిష్కరించకుంటే పోరు తప్పదు

**నంద్యాలలో మూడవ రోజూ ఆగని ప్రజా నిధి సేకరణ.**

**వర్తక, వ్యాపారుల అపూర్వ స్పందన.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల పట్టణంలోని విశ్వనగర్‌లో స్థానిక సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి లాగే ఉన్నాయని, పన్నుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యల పరిష్కారంపై మున్సిపల్ అధికారులకు లేదని సీపీఐ నాయకులు ధ్వజమెత్తారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మూడవ రోజు పట్టణంలోని విశ్వనగర్ ప్రాంతంలో నిధుల సేకరణ ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సమితి సభ్యులు పి. మురళీధర్, పట్టణ సహాయ కార్యదర్శి జి. లక్ష్మీదేవి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి. శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంటి పన్నులు, చెత్త పన్నుల వసూళ్లలో చూపే అత్యుత్సాహం స్థానిక సమస్యల పరిష్కారంలో ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు. విశ్వనగర్ ప్రజలతో కలిసి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై పెను పోరాటానికి సీపీఐ



పట్టణ సమితి సన్నద్ధమవుతోందని వారు హెచ్చరించారు. ప్రజా గొంతుకను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో సాగుతున్న ఈ నిధుల సేకరణలో సీపీఐ శ్రేణులు పట్టణ వీధుల్లో ప్రభంజనంలా సాగారు. నాయకులు బృందాలుగా విడిపోయి ఇంటింటికీ, అంగడంగడీకీ వెళ్లి పార్టీ నిధిని సేకరించారు. పాలకులు సాగిస్తున్న అణచివేతపై, నింగినంటుతున్న ధరలపై రాజీలేని పోరాటం సాగించే ఏకైక శక్తి ఎర్రజెండానే అని నాయకులు ఈ సందర్భంగా చాటిచెప్పారు. ప్రజా సమస్యలే అజెండాగా సాగుతున్న ఈ కార్యక్రమానికి స్థానికులు, వ్యాపారులు నీరాజనాలు పలికారు.



సామాన్యులు సైతం తమ వంతు సహకారాన్ని ఉత్సాహంగా అందజేయడం విశేషం. పాలకుల గుండెల్లో నిదురపోయేలా రాబోయే రోజుల్లో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ చైతన్యవంతమైన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి. హరినాథ్, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, పట్టణ కార్యదర్శి పద్మావతి తదితరులు పాల్గొని నిధుల సేకరణను విజయవంతం చేశారు.

# మానసిక ఆరోగ్యం ముఖ్యం

**క్రీడలు, చదువుపై శ్రద్ధ వహించాలి**

**మహానంది, పల్లె వెలుగు**




శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం అత్యంత ముఖ్యమని సైకియాట్రిస్ట్ డాక్టర్ సింధుజ ఓంకారం పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, పొగాకు రహిత జీవనం,మానసిక ఆరోగ్యం అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ..విద్యార్థి దశలో ఎదురయ్యే ఒత్తిడి, ఆందోళన, వైఫల్యాలను తట్టుకునే శక్తిని పెంపొందించు కోవాలని సూచించారు.మనోబలం ఉన్న వ్యక్తి ఎప్పటికీ వ్యసనాల వైపు వెళ్లడు అని, మానసిక సమస్యలను దాచకుండా నిపుణుల సలహాలు తీసుకోవాలని కోరారు.మత్తు పదార్థాలు, పొగాకు వాడకం వల్ల మెదడు పనితీరు ఎలా దెబ్బతింటుందో వివరించారు. పొగాకు వల్ల కలిగే ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల పట్ల విద్యార్థులను అప్రమత్తం చేశారు. సామాజిక మాధ్యమాల ప్రభావంతోనో లేదా స్నేహితుల ఒత్తిడితోనో అలవాటు చేసుకునే చిన్న వ్యసనం జీవితాన్నే నాశనం చేస్తుందని హెచ్చరించారు. విద్యార్థుల మానసిక వికాసానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎల్లప్పుడూ అండగా ఉండాలని వారు పేర్కొన్నారు.ప్రిన్సిపాల్ లక్ష్మణ రావు మాట్లాడుతూ..విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి సదస్సులు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, క్రీడలు, చదువుపై శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత, సలీం, విద్యార్థులు పాల్గొన్నారు.

# 15న కర్నూలులో గిరిజన ప్రజా చైతన్య యాత్ర రౌండ్ టేబుల్ సమావేశం

**ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చరాదని మేధావులతో చర్చ వేదిక.**

**శ్రీశైలం మహా పుణ్యక్షేత్రంలో బంజారాలకు సత్రం ఏర్పాటు పై భవిష్యత్ కార్యాచరణ.**

**ముఖ్యఅతిథిగా హాజరవుతున్న ఐపీఎస్ అధికారి లక్ష్మణ్ నాయక్.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

గిరిజనుల హక్కుల పరిరక్షణ, మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్‌తో ఈ నెల 15-03-2026 (ఆదివారం) ఉదయం 10:00 గంటలకు కర్నూల్ నగరంలో వెంకయ్య పల్లి ఎల్లమ్మ అమ్మవారి ప్రాంగణంలో కళ్యాణ మండపం నందు గిరిజనుల ఆత్మీయ ముఖ్య నేతల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య (జిపిఎస్) రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ తెలిపారు. ఈ సమావేశాన్ని గిరిజనులందరూ పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం జిపిఎస్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు కె.రాజు నాయక్ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా రాష్ట్రంలోని లక్షలాది గిరిజనులు ఇంకా



కూడు, గూడు, నీడ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ అనేకమంది గిరిజనులకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు వంటి మౌలిక గుర్తింపు పత్రాలు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందకుండా దూరమవుతున్నారని తెలిపారు. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం కేటాయిస్తున్న కోట్లాది రూపాయల నిధులు సక్రమంగా వినియోగం కావాలంటే చట్టసభలలో గిరిజనుల తరపున బలమైన ప్రాతినిధ్యం ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అందుకోసం గిరిజనులు ఐక్యంగా ఉద్యమ బాట పట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో గిరిజన రాజకీయ రిజర్వేషన్‌ను కేవలం మన్యం ప్రాంతాలకు మాత్రమే పరిమితం చేయడం వల్ల మైదాన ప్రాంత గిరిజనులకు గత 58 సంవత్సరాలుగా తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఎస్టీ జాబితాలో ఇతర కులాలను చేర్చే ప్రయత్నాలను గిరిజన సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. శ్రీశైలం మహా పుణ్యక్షేత్రంలో బంజారాలకు ఇంతవరకు సత్రం లేకపోవడం చాలా బాధాకరమన్నారు బంజారాలకు ప్రభుత్వం సత్రం ఏర్పాటు చేయాలని అన్నారు బంజారా సత్రం కార్యచరణ పై ప్రతి ఒక్క గిరిజన సంఘ నాయకులతో కలిసి కార్యచరణ కమిటీ ఏర్పాటు చేసేందుకు చర్చ వేదిక కార్యక్రమం ఉంటుందన్నారు. 2026లో రాష్ట్రంలో శాసనసభ స్థానాలు 175 నుండి 225కు పెరిగే అవకాశమున్న నేపథ్యంలో, మైదాన ప్రాంత గిరిజనులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ మరియు ఉద్యోగ రంగాలలో సముచిత ప్రాతినిధ్యం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజన హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని గిరిజన సంఘాల నాయకులు, మేధావులు, యువత, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాజు నాయక్ విజ్ఞప్తి చేశారు.

# ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని గంగోత్రి



**కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :-**

కొలిమిగుండ్ల మండలం ఎర్రగుడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని పొట్టి పార్టీ గంగోత్రి 20252026 విద్యా సంవత్సరానికి నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (చీవీమీా) పరీక్షలో ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించింది. ఈ పరీక్షలో ఆమె 82 మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చింది.గంగోత్రి బి. ఉప్పులూరు గ్రామానికి చెందిన పి. గంగ చంద్ర పి. గురుదేవి దంపతుల ద్వితీయ పుత్రిక. సాధారణ కుటుంబానికి చెందిన ఆమె కృషి, పట్టుదలతో చదువుకొని ఈ విజయాన్ని సాధించడం,అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవయ్య తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థిని గంగోత్రిని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని, గంగోత్రి సాధించిన విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.అలాగే ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ప్రతి నెల ఆర్థిక సహాయం,అందించబడుతుందని, దీని ద్వారా పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థులు తమ చదువును కొనసాగించడానికి ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బంది గంగోత్రికి అభినందనలు తెలిపారు.

# తండ్రి జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు







**హొళగుంద పల్లె వెలుగు మార్చి 06**

వేసవిలో ప్రయాణికులు, ప్రజల దాహం తీర్చేందుకు తండ్రి జ్ఞాపకార్థం కుమారులు చలివేంద్రం ఏర్పాటు చేశారు. చిన్నహ్యాట గ్రామ ఉపాధ్యాయుడు బీరప్ప జ్ఞాపకార్థం తమ కుమారులు జూనియర్ అసిస్టెంట్ బసవ, నాగేంద్ర గత ఐదు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక వాల్మీకి సర్కిల్ దగ్గర చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతోమంది ప్రయాణికులు, విద్యార్థులు నీటి దాహం తీర్చడం కోసం నా తండ్రి జ్ఞాపకార్థం ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ చక్రవర్తి, జి ఎస్ డబ్ల్యు ఎస్ ప్రకాశం, టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య, ఎంపీపీ తనయుడు ఈసా,జనసేన మండల కన్వీనర్ అశోక్, కన్వీనర్ కౌడికి రాజు, గౌరవ అధ్యక్షుడు రంగన్న, ఆలూరు తాలుక ప్రధాన కార్యదర్శి మల్లయ్య.తాలుక మాదాసి కురువ మండల సలహా దారుడు రామాంజనేయులు మండల అధ్యక్షులు పంపాపతి, సాయిభేష్,కానిస్టేబుల్ సంజీవ్ ,సమతాగేరి మంజు, శ్రీను, సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు, ఎల్లప్ప, ఆంజినేయ్య, నాగరాజ్ సుధా,పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం వెళ్లే శివ భక్తులకు ఉచిత వైద్య శిబిరం





**హొళగుంద పల్లె వెలుగు మార్చి 06**

ఉగాది మహాపర్వదినాన్ని పురస్కరించుకుని కర్ణాటక నుండి పాదయాత్రగా శ్రీశైలం వెళ్లే శైవభక్తుల ఆరోగ్య రక్షణను దృష్టిలో ఉంచుకుని మండల పరిధిలోని మార్లముడికి గ్రామానికి చెందిన శ్రీ మరిగుద్దేశ్వర ఫర్టిలైజర్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని మార్లముడికి గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది. పాదయాత్రలకు ఉచిత త్రాగునీరు, బిస్కెట్ అందజేసినట్లు రాము, గోవిందు తెలిపారు. భక్తులకు కాళ్ల నొప్పులు, జ్వరం, తలనొప్పి, అలసట ,బీపీ, షుగర్ వంటి ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య సహాయం అందించడంతో పాటు అవసరమైన మందులు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయం : షఫీ ఉల్లా

**పల్లె వెలుగు మార్చి 06**

ఎంతో పవిత్రమైన మాసంలో ముస్లిం సోదరులకు కుల మతాలకతీతంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయటం అభినందనీయమని మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం 22వ వార్డులోని బిలాల్ మసీదులో 23వ వార్డు కౌన్సిలర్ వల్దాసు లక్ష్మి రెబల్ శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందును ప్రారంభించి మాట్లాడారు ఎంతో నియమ నిష్టలతో ఉపవాసంతో దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు దళిత నాయకులు విందు ఏర్పాటు చేయడం మత సామరస్యానికి ప్రతీకగా చెప్పుకోవచ్చున్నారు. ఇంతకుముందు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు పెద్దలకు ఘన సన్మానం



నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, కౌన్సిలర్లు తహెర్ పాషా,ఈదా ప్రవీణ్, నాయకులు చంటిబాబు, ఫరూక్, దేవేందర్,మత పెద్దలు విందు ఏర్పాటు చేయడం మత సామరస్యానికి ప్రతీకగా చెప్పుకోవచ్చున్నారు. ఇంతకుముందు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు పెద్దలకు ఘన సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, కౌన్సిలర్లు తహెర్ పాషా,ఈదా ప్రవీణ్, నాయకులు చంటిబాబు, ఫరూక్, దేవేందర్,మత పెద్దలు మౌల్ సాబ్ ,మసీద్ ఇమామ్ సాబ్ హుస్సేన్,సయ్యద్ సాబ్,అక్బర్, సత్తార్, సర్వర్, ఇబ్రహీం, కలీం,సోందు, రఫీ, రహీం, అనీఫ్,జుబేర్,కలీల్, అబ్బాస్,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమితోనే గ్రామాల అభివృద్ధి



**మహానంది, పల్లె వెలుగు**

కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ నాయకురాలు శశికళ కొండారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె భూమిపూజ చేసి ప్రారంభించారు.ఆమె మాట్లాడుతూ.. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే పని చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవికి ముందస్తు ఉపశమన చర్యలు

**కూడళ్లలో హరిత పందిర్లు, చలివేంద్రాల ఏర్పాటు**

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగరంలో ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఎండ నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. శుక్రవారం సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, నగరంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ పాయింట్ల వద్ద హరిత పందిళ్లు (గ్రీన్ షేడ్ నెట్స్) ఏర్పాటు చేయాలని సూచించారు. చెక్‌పోస్ట్ నుండి బళ్లారి చౌరస్తా వరకు ఉన్న ప్రధాన కూడళ్లు, వెంకటరమణ కాలనీలో ట్రాఫిక్ పాయింట్లు, నగరపాలక సంస్థ తాత్కాలిక కార్యాలయం వద్ద పార్కింగ్ ప్రదేశం వంటి చోట్ల హరిత పందిళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వేసవిలో ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా చలివేంద్రాల ఏర్పాటుకు సైతం చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు.ఈ కాన్ఫరెన్స్‌లో ఎస్ఈ రమణమూర్తి, డిఈలు, ఏఈలు ఉన్నారు.

# సమయపాలన పాటించని సచివాలయ ఉద్యోగులు

**పలుమార్లు ఫిర్యాదు చేసిన మారని తీరు.**

**అవస్థలు పడుతున్న వార్డ్ ప్రజలు.**






**ఆదోని (పల్లె వెలుగు):**

ఒకటవ వార్డు సచివాలయము మూడు గంటల 30 నిమిషాలకు బంద్ చేశారు. సచివాలయం దగ్గర ప్రజలు వెయిటింగ్ లో ఉన్నారు బంద్ చేసి ఎంత సేపు అయిందో తెలియదు మూడు గంటల 30 నిమిషాల నుంచి వాళ్ళు అక్కడే ఉన్నారు వీరికి సర్వీస్ ఎలా ఇస్తారు ఎవరు ఇస్తారు ఇప్పటికే చాలాసార్లు కంప్లైంట్ ఇచ్చాము ఒకటో వార్డు సచివాలయం పైన మీరు చర్య తీసుకుంటారా లేదా ఇంతకు ముందు కమిషనర్ కూడా పిలిచి వార్నింగ్ ఇచ్చారు ఆయిన వాళ్ళ పద్ధతి మార్చుకోవడం లేదు మీరే ఆలోచించాలని తెలియజేసిన దస్తగిరి నాయుడు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు.

# సైనిక స్కూల్ ప్రవేశ ఫలితాలలో విజయానికేతన్ విజయకేతనం

**జాతీయస్థాయిలో గణితంలో మొదటి ర్యాంక్ మార్కులు..**

**మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షలలో విజయం..**

**పాణ్యం మార్చి 6 పల్లె వెలుగు:**

దేశవ్యాప్తంగా నిర్వహించిన సైనిక స్కూల్ ప్రవేశ పరీక్ష 2026 ఫలితాలలో విజయానికేతన్ విద్యార్థులు విజయకేతనం ఎగరవేసినట్లు పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి అన్నారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో పాల్గొన్న విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయిలో గణితంలో 150 మార్కులకు 150 మార్కులు సాధించి మొదటి ర్యాంకు కైవసం చేసుకున్న తేజస్విని అనే విద్యార్థిని నీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైనిక స్కూల్ పాఠశాలల్లో సీబీఎస్ఈ విధానంలో నాణ్యమైన విద్యతోపాటు ఆర్మీ ఓరియంటెడ్ ట్రైనింగ్ విద్యార్థులకు ఇచ్చి వారిలో మంచి క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు, అభివృద్ధి చేస్తూ రక్షణ రంగానికి భవిష్యత్తు నాయకులను తయారు చేయడంలో సైనిక స్కూల్స్ కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. 300 మార్కులకు గాను 250 మార్కులు పేగా సాధించిన సూర్య వంశీధర్ (271), తేజస్విని (266), ధార్మిక రెడ్డి (250) లను అభినందిస్తూ జాతీయస్థాయిలో ఇంత చక్కటి విజయాలకు కారకులైన ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసించారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా గ్రామీణ ప్రాంతంలో పాఠశాల ఏర్పాటు చేసి జవహర్ నవోదయ సైనిక స్కూలు రాష్ట్రీయ మిలిటరీ స్కూలు లాంటి జాతీయస్థాయి ప్రతిభ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించడం తమ



సంస్థకు గర్వకారణమని విజయకుమార్ రెడ్డి అన్నారు. అలాగే సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షలలో విద్యార్థులు విజయ దుందుభి మోగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ సునీల్ మరియు కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయండి



**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**





**పల్లె వెలుగు -డోన్**

ఈ నెల 9వ తేదీన డోన్ మండలం కొత్త బురుజు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన జరగనున్న నేపథ్యంలో నిర్వహించనున్న కార్యక్రమాల ఏర్పాట్లను సమగ్రంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం డోన్ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా స్థాయి అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సునీల్ షోరాణ్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా కొత్త బురుజు గ్రామానికి వెళ్లే గ్రామాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారుల వెంట చెత్త కుప్పలు, ప్లాస్టిక్ కవర్లు, మద్యం సీసాలు కనిపిస్తున్నాయని పేర్కొంటూ వాటిని తక్షణమే తొలగించి శుభ్రతను కాపాడాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆకస్మికంగా సందర్శించే అవకాశం ఉన్నందున కొత్త బురుజు గ్రామం పూర్తిగా శుభ్రంగా, సక్రమంగా ఉండేలా చూడాలని తెలిపారు. మున్సిపల్ విభాగం వద్ద తగిన సంఖ్యలో సిబ్బంది ఉన్నందున పరిశుభ్రత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే కమ్యూనికేషన్ సదుపాయాల కోసం బీఎస్ఎన్ఎల్ ద్వారా 26 కిలోమీటర్ల లైన్ ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని బిఎస్ఎన్ఎల్ అధికారులను సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నాలుగు ప్రదేశాల్లో కూల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి క్యాంపులో తాగునీరు, ఆర్వో వాటర్, ప్లాస్టిక్ గ్లాసులు, డస్ట్ బిన్ లు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లా ప్రత్యేకతలను ప్రతిబింబించే విధంగా ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. డోన్ ప్రాంతం మైనింగ్, హార్టికల్చర్ మరియు నీటి కొరత ప్రాంతంగా గుర్తింపు పొందినందున మొదటి స్టాల్ లో ఈ అంశాలను ప్రధానంగా ప్రదర్శించాలని తెలిపారు. హార్టికల్చర్ విభాగం ఆధ్వర్యంలో అరటి సాగు సహా ఇతర ప్రధాన పంటల వివరాలను కూడా ప్రదర్శించాలన్నారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే విధంగా బెలుం గుహలు మరియు వాల్మీకి గుహల గురించి వివరాలు, వీడియో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సూచించారు. మొదటి స్టాల్‌ను జిల్లా మరియు డోన్ ప్రాంత ప్రత్యేకతలపై, రెండవ స్టాల్‌ను వెంగలంపల్లె గ్రామ అభివృద్ధిపై, మూడవ స్టాల్‌ను సాసా కార్యక్రమంపై, నాలుగవ స్టాల్‌ను పి4 బంగారు కుటుంబం పథకంపై ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి స్టాల్ వద్ద వివరణ ఇచ్చేందుకు ఇద్దరు లేదా ముగ్గురు అధికారులను మాత్రమే నియమించి, వారి పేర్లను ముందుగానే ఎస్పీకి సమర్పించాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మధ్యాహ్నం పొలాన్ని సందర్శించే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆ సమయంలో విఆర్ఓ, పంచాయతీ కార్యదర్శి, విలేజ్ సర్వేయర్ మరియు వ్యవసాయ సహాయకుడు మాత్రమే అక్కడ ఉండాలని తెలిపారు. రైతులకు సంబంధించిన వివరాలను క్యూ ఆర్ కోడ్ ద్వారా అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఎండ తీవ్రత కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున నాలుగు అంబులెన్సులను సిద్ధంగా ఉంచాలని, కాన్వాయ్ లో కూడా రెండు అంబులెన్సులు ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. లిజిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ భద్రతా ఏర్పాట్లలో విద్యుత్ తీగలు, వైరింగ్ వంటి అంశాలపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లోడ్ ను దృష్టిలో ఉంచుకుని తగిన విధంగా విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే పార్కింగ్ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, కాన్వాయ్ కు మంచి స్థితిలో ఉన్న వాహనాలు ఏర్పాటు చేయడం వంటి చర్యలను చేపట్టాలని ఆర్టీఓ సహా సంబంధిత అధికారులకు సూచించారు.

# నిరుద్యోగుల ఉపాధికై ఆదోని జిల్లాగా ప్రకటించాలి




**నూతన పరిశ్రమల నిర్మాణం కోసం ఆదోని జిల్లా ప్రకటించాలి**

**బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి కరపత్రాన్ని ఇచ్చిన జేపీసీ నాయకులు**

**111వ రోజు ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు స్వతంత్రము వచ్చినప్పుడు కార్మిక శాఖ మంత్రిగా పనిచేసినటువంటి బాబు జగజ్జీవన్ రామ్ కు కరపత్రం ఇవ్వడం జరిగింది.ఆదోని, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గలలో మూతపడ్డ పరిశ్రమల వల్ల ఎంతోమంది ఉపాధి లేక నిరాశరాలై వారి యొక్క జీవితం చీకటిమయంగా మారిపోయింది. ఆదోని ప్రాంతంలో సామాన్య ప్రజలు ఉపాధి కోల్పోవడం వల్ల వారి యొక్క పిల్లలకి ఉన్నతమైన చదువులో అందించలేక అర్ధాంతరంగా వారి చదువులు ఆగిపోయినాయి. ఈ ఐదు నియోజకవర్గాల ప్రాంతంలో మూతపడ్డ పరిశ్రమలు కనీసం తిరిగి ప్రారంభించాలని ఆలోచన ఏ ప్రజాపాలకుడు ఆలోచన చేయలేదు. ఉన్నతమైన చదువులు చదవాలన్న ఆశ కూడా సామాన్య ప్రజల పిల్లలకు అందించలేకపోయారు. కర్నూలు పశ్చిమ ప్రాంతంలో ఉన్నటువంటి ఈ ఐదు నియోజకవర్గాల్లో నూతన పరిశ్రమలు ప్రారంభించాలని ఆలోచన కూడా ఏ రాజకీయ నాయకుడు ప్రయత్నం చేయలేదు. ప్రజా వైద్యశాలలో నాణ్యమైన వైద్య సదుపాయాలు లేక కనీసం పాముకాటు, తేలుకాటు మందులు కూడా కల్పించలేనటువంటి పరిస్థితుల్లో ఈ రాజకీయ నాయకులు ఉన్నారు. కాబట్టి మా ఆదోని రెవెన్యూ డివిజన్ ను ఆదోని జిల్లాగా ప్రకటించి మానిధులు మేమే ఉపయోగించుకునే అభివృద్ధి చెందే విధంగా సహకరించాలి. మా పరిశ్రమలు మేము నిర్మించుకొని మా నిరుద్యోగులకు మేము ఉపాధి కల్పించుకుంటాం. కేంద్ర రాష్ట్రాల నుండి వచ్చే నిధులు ద్వారా మా ప్రాంతాన్ని మేము



అభివృద్ధి చేసుకుంటాం. ఆదోని జిల్లా ఉద్యమానికి ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజా సంఘాలు రాజకీయ నాయకులు కలిసి రావాలి. ఆదోని జిల్లా సాధించేవరకు ఉద్యమం కొనసాగుతుంది. ఆదోని జిల్లా సాధనలో ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు, జడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు కలిసి రాకపోతే ఈ ప్రాంత ప్రజల ద్రోహులుగా చిత్రీకరించబడతారు. కాబట్టి ఇప్పటికైనా ఆయా పార్టీల రాజకీయ నాయకులు వారి యొక్క ఆధిపత్య నాయకుల ద్వారా ఒత్తిడి తీసుకొని వచ్చి ఆదోని జిల్లా ప్రకటించాలి. 111వ రోజు రిలే నిరాహార దీక్షలో రామాంజనేయులు, సుభాష్ చంద్రబోస్, బూదెప్ప, జగన్ దీక్షలో కూర్చొని మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు పగడాల కోదండ, గోవిందు, పిఎస్ వీరేష్, గుమ్మల బాలస్వామి, అడ్వకేట్ రామాంజనేయులు, వై.పి నాగరాజు, రామకృష్ణ, తదితరులు పాల్గొని ఈరోజు దీక్షను విజయవంతం చేశారు.

# జన చైతన్య యాత్ర కు ఘనస్వాగతం పలికిన మదిర గ్రామస్తులు




జన చైతన్య యాత్రలో మాట్లాడుతున్న జేఏసీ నాయకులు తమతమ వెంకటేష్.





జన చైతన్య సదస్సులో మాట్లాడుతున్న కమతం వెంకటేష్ జేఏసీ నాయకుడు

**ఆదోని (పల్లె వెలుగు):**

గురువారం సాయంకాలం మధిర గ్రామస్తులు ఆదోని జిల్లా జేఏసీ నాయకులను తప్పెట్లు డోళ్ళతో ఘన స్వాగతం తో ఆహ్వానించడమైనది ఆదోని జిల్లా కొరకు మేము సైతం అంటూ మధిర గ్రామస్తులు దాదాపు 400 మంది తో సమావేశాన్ని ఏర్పాటు చేయడమైనది మధిర గ్రామ పెద్దలు భాస్కర్ రెడ్డి గ్రామ సర్పంచ్ నారాయణ మాజీ సర్పంచ్ గోవింద్ తిక్కన్న నాగరాజు చంద్రశేఖర్ రెడ్డి సహకారంతో ఆ గ్రామ జేసి నాయకులు కురువ అయ్యాలప్ప నరేంద్ర యాదవ్ వారి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడమైనది దాదాపు సమావేశమునకు 400 మంది హాజరైనారు ఈ సమావేశం నందు పెద్దలు ఆదినారాయణ రెడ్డి రఘురామయ్య అశోక్ ఆనంద రెడ్డి కృష్ణమూర్తి గౌడ్ దస్తగిరి నాయుడు కమతం వెంకటేష్ జిఎం లలిత గంగపుత్ర ప్రకాష్ గోపాలచారి జగదీష్ టీచర్ హనుమంతరావు రామకృష్ణ మొదలగు జేసి నాయకులు పాల్గొనడం అయినది సమావేశాన్ని ఉద్దేశించి జేఏసీ నాయకుడు రఘురామయ్య మాట్లాడుతూ ఆదోని జిల్లా ఆవశ్యకత గురించి ఆదోని జిల్లా అవసరమేమిటి కలిగే ప్రయోజనాలు వివరించడమైనది ఆదోని జిల్లా చేయడానికి అన్ని అర్హతలు ఉన్నాయి భౌగోళికంగా జనాభా పరంగా రవాణా పరంగా రెవిన్యూ పరంగా మరియు ఐదు నియోజకవర్గాలకు కేంద్ర బిందువుగా ఆదోని ఉండటం అన్నీ నియోజకవర్గాలు కేవలం 35 నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఉండటం మన ఆదోని నుండి ప్రతిరోజు 80 నుండి 90 ప్రయాణిస్తున్న యన్ని తెలియజేసేది విద్య వైద్య వ్యవసాయ రంగాలు అభివృద్ధి చెందాలంటే మనం ఆదోని జిల్లా సాధించుకోవలసిన అవసరం ఉన్నది మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే కచ్చితంగా ఆదోని జిల్లా సాధించేవరకు ఆదోని జిల్లా ఉద్యమం కొనసాగుతుందని ప్రతి వారంలో ఆదోని పట్టణంలోని వార్డులలో లేదా ఆదోని మండలంలోని గ్రామాలలో ఏదో ఒక గ్రామంలో ఆదోని జిల్లా ఆవశ్యకతల గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు అదేవిధంగా మిగిలిన నాలుగు నియోజకవర్గాలలోని మండల హెడ్ కోటర్స్ నందు గ్రామాలను కూడా సమావేశాలు ఏర్పాటు చేసి ఆదోని జిల్లా ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని తెలియజేశారు ఈ సమావేశం నందు ఆదినారాయణ రెడ్డి కృష్ణమూర్తి అశోక్ ఆనంద్ రెడ్డి జిఎం లలిత కమతం వెంకటేష్ దస్తగిరి నాయుడు గోపాలచారి గంగపుత్ర ప్రకాష్ సభను మాట్లాడడం జరిగినది ఆదోని మండలంలో మధిర గ్రామంలో మొదటి సమావేశాన్ని ఏర్పాటు చేయడమైనది గ్రామస్తుల సహకారం మరువలేనిది గ్రామ సర్పంచ్ నారాయణ మాట్లాడుతూ తప్పనిసరిగా మేము ఆదోని జిల్లా కొరకు ఉద్యమాలు పాల్గొంటామని తెలియజేయడమైనది.

# సాంఘిక సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలి



పోస్ట్ కార్డ్ ఉద్యమానికి శ్రీకారం చుట్టి న ఎస్ఎఫ్ఐ నాయకులు.





**ఆదోని (పల్లె వెలుగు):**

సాంఘిక సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ పోస్ట్ కార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సంజయ్,శశిధర్ తెలిపారు శుక్రవారం ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని విద్యార్థుల ద్వారా పోస్ట్ కార్డు రాయించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు రూ.3000 కు పెంచాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లలో ఖాళీగా ఉన్న వార్డెన్, కుక్కు, వాచ్మెన్ పోస్టులను భర్తీ చేయాలని పేర్కొన్నారు. అద్దె భవనాల్లో హాస్టల్ నడుస్తున్న సంక్షేమ సొంత భవనాలు ఏర్పాటు చేయా లని తెలిపారు. ప్రతి సంవత్సరం సంక్షేమ హాస్టల్లో అభివృద్ధి కోసం నిధులు కేటాయించి మరమ్మతులు చేయించాలని, మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

# శివాజీ విగ్రహం పేరిట 'వసూల్ రాజా'ల వేట: తోలు తీస్తామంటూ పిక్కిలి మధుసూధన్ గర్జన





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ఛత్రపతి శివాజీ మహారాజ్ వంటి మహనీయుడి పేరును అడ్డం పెట్టుకుని, హిందూ బంధువుల సెంటిమెంట్‌తో వ్యాపారం చేస్తున్న 'నకిలీ' గాళ్లపై హిందూ సామ్రాట్ సనాతన సేవ సమితి నిప్పులు చెరిగింది. ధర్మం పేరుతో దోపిడీకి పాల్పడితే ఖబడ్దార్ అని, అక్రమ వసూళ్లకు పాల్పడే వారి తోలు తీస్తామని సమితి అధ్యక్షులు పిక్కిలి మధుసూధన్ అత్యంత ఘాటుగా హెచ్చరించారు. పవిత్ర కార్యానికి 'నకిలీ' గ్రహణం! గతేడాది ఫిబ్రవరి 19న మాజీ ఎంపీ టీజీ వెంకటేష్, పెద్దల సమక్షంలో శివాజీ విగ్రహ స్థాపనకు భూమి పూజ నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే, సమితి అధికారికంగా విరాళాల సేకరణ ప్రారంభించకముందే, కొందరు కేటుగాళ్లు నకిలీ రశీదులతో రంగంలోకి దిగడం కలకలం రేపుతోంది. దీనిపై మధుసూధన్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. "భక్తుల సొమ్ముతో జేబులు నింపుకోవాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదు" అని స్పష్టం చేశారు. "హిందూ బంధువులారా.. అప్రమత్తంగా ఉండండి! మీరు ఇచ్చే ప్రతి పైసా విగ్రహ నిర్మాణానికే చెందాలి. మోసగాళ్ల పాలు కాకూడదు." పిక్కిలి మధుసూధన్, అధ్యక్షులు..అసలైన విరాళం.. గుర్తించడం ఇలా! భక్తులు మోసపోకుండా ఉండేందుకు సమితి కొన్ని కీలక సూచనలు చేసింది: రిజిస్ట్రేషన్ నంబర్: సమితి అధికారిక నంబర్ 250/2025 అని గుర్తుంచుకోండి. ఫోన్ కాల్ వెరిఫికేషన్: రశీదుపై ఉన్న నంబర్లకు ఫోన్ చేసి, అది అసలైనదా కాదా అని నిర్ధారించుకున్నాకే విరాళం ఇవ్వండి. సభ్యుల రాక: విరాళాల కోసం సమితి ప్రతినిధులే నేరుగా వస్తారని, గుర్తు తెలియని వ్యక్తులకు రూపాయి కూడా ఇవ్వవద్దని సూచించారు. అన్ని సంఘాలతో కలిసి 'వేట' మొదలుపెడతాం! పవిత్ర కార్యాలను అపవిత్రం చేస్తున్న శక్తులపై జిల్లాలోని అన్ని హిందూ సంఘాలను ఏకం చేసి ఉద్యమిస్తామని సమితి హెచ్చరించింది. అక్రమ వసూళ్లకు పాల్పడే వారిని చట్టం ముందు నిలబెట్టడమే కాకుండా, సామాజికంగా బుద్ధి చెబుతామని ఘాటుగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి ముఖ్య నేతలు ఆర్. రఘునాథ్ సింగ్ (సెక్రటరీ), డి. మధుబాబు (ట్రెజరర్), ఎం. ఈశ్వరయ్య (వైస్ ప్రెసిడెంట్), జె.కె. అనిల్ సింగ్ (జాయింట్ సెక్రటరీ) తో పాటు పరమేష్, మాధవి, శేఖర్ తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# రుద్రవరంలో పారిశుద్ధ్య పనులు



**రుద్రవరం.పల్లె వెలుగు :**

రుద్రవరం మేజర్ పంచాయతీ లో పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు ఇన్చార్జి కార్యదర్శి రామకృష్ణ ,కార్యదర్శి సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ రుద్రవరంలోని మెయిన్ బజార్లో ఉన్న ఫారెస్ట్ బంగ్లా వెళ్లే రస్తాలో అలాగే అప్పనపల్లి వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న చెత్తను తొలగించారు. ఫారెస్ట్ బంగ్లా వెళ్లే రస్తాలో ఉన్న గుంతలో పూడిక తీయించి వాటిని గ్రామ వెలుపలకు మళ్లించినట్లు కార్యదర్శి తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్య పనుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ప్రజలు కూడా పంచాయతీ అధికారులకు సహకరించి చెత్త చెదారము ను డస్ట్ పిన్నులలో వెయ్యాలన్నారు. పారిశుద్ధ్య పనుల్లో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్లను తనిఖీ చేసిన -తాసిల్దార్ ధోనిఆల్ఫ్రెడ్





**రుద్రవరం.పల్లె వెలుగు :**

మండలం కేంద్రం రుద్రవరంలోని ఆళ్లగడ్డ రోడ్డులో ఉన్న వెంకటేశ్వర మినరల్ వాటర్ ప్లాంట్, శివాలయం దగ్గర గల జంబులమ్మ మినరల్ వాటర్ ప్లాంట్ మరియు ఫారెస్ట్ ఆఫీస్ దగ్గర గల జి.పి. మినరల్ వాటర్ ప్లాంట్లను తాసిల్దార్,ధోని ఆల్ఫ్రెడ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఆయనతో పాటు గ్రామ వీఆర్వో సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న నీటి శుద్ధి విషయంలో ప్లాంట్ యజమానులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్లాంట్లలో ఫిల్టర్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, నీటిలోని టిడిఎస్ స్థాయిని ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాల మేరకు నిర్వహించాలని ఆదేశించారు. ప్లాంట్ ఆవరణను అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి క్యాన్లను కడిగే విషయంలో అశ్రద్ధ వహించకూడదని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని యజమానులను హెచ్చరిస్తూ, ప్రజలకు నాణ్యమైన తాగునీటిని అందించాలని ఆయన కోరారు.

# 15 సంవత్సరాల పైబడిన బాలికలు హెచ్పివి తీసుకోవాలి

ఇనుగుర్తి పిహెచ్సి వైద్యులు డా.సురేష్





**కేసముద్రం, మార్చి 06**

ప్రభుత్వం అందిస్తున్న హ్యూమన్ పాపిలోమా వైరస్(హెచ్పివి)ను 15 సంవత్సరాలు పైబడిన బాలికలకు వేసేలా తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు బాధ్యత తీసుకోవాలని ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా.సురేష్ అన్నారు. శుక్రవారం ఇనుగుర్తి పిహెచ్సి పరిధిలోని కల్వల గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, ఆయుస్మాన్ ఆరోగ్య మందిర్ స్థాయి సమావేశం మెడికల్ ఆఫీసర్ డా.సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. కల్వల గ్రామ సర్పంచ్ వేల్పుల సుజాత రామచంద్రయ్య, వార్డు సభ్యులు, విఓఏలు, ఎఎన్ఎం, ఆశాలు పాల్గొన్న సమావేశంలో వైద్యాధికారి డా.సురేష్ మాట్లాడుతూ 14 నుండి 15 సంవత్సరాల వయసున్న అమ్మాయిలకు రోగ నిరోధక శక్తి అధికంగా ఉండి, క్యాన్సర్ కు ముందస్తు రక్షణగా వాక్సిన్ పనిచేస్తుందని, వైద్యుల పర్యవేక్షణలో పూర్తి కోర్సులో భాగంగా 3 డోసులు వాడాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించిన 29 రోజుల కార్యక్రమంలో అన్ని రకాల ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. సబ్ సెంటర్ పరిసరాలను శుభ్రం చేయాలని ప్రజా ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు లింగాల పిచ్చయ్య, ఇనుగుర్తి పిహెచ్సి హెచ్ఈఓ సుదర్శన్, ప్రభుత్వ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలు సమస్యల నేపథ్యంలో 17 మంది బైండవరి



సి బెళగల్ పల్లెవెలుగు మార్చి 6

శుక్రవారం సి బెళగల్ మండలం రంగాపురం గ్రామానికి సంబంధించిన శాంతి భద్రతల సమస్య నేపథ్యంలో, సి.బెలగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 17 మంది వ్యక్తులను కర్నూలు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఎదుట బైండోవర్ చేయించడం జరిగింది. రంగాపురం గ్రామంలో శాంతి భద్రతలు భంగం కలగకుండా ఉండేందుకు మరియు గ్రామంలో శాంతి, సామరస్య వాతావరణం కొనసాగించేందుకు ముందస్తు చర్యగా ఈ చర్యలు తీసుకోవడం జరిగింది. గ్రామంలో ఎలాంటి వివాదాలు, ఘర్షణలు జరగకుండా ఉండేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది.ఈ సందర్భంగా సి.బెలగల్ ఎస్ఐ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, గ్రామంలో ఎలాంటి వాదోపవాదాలు లేదా గొడవలకు పాల్పడకుండా శాంతి భద్రతలను కాపాడాలని సూచించారు. ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.గ్రామ ప్రజలు పరస్పర సహకారంతో శాంతి భద్రతలను కాపాడాలని కోరారు.

# ఇరాన్ పై, అమెరికా- ఇజ్రాయిల్ సంయుక్త సామ్రాజ్యవాద దాడులను ఖండించండి-కొత్తపల్లి శివకుమార్



:ఇరాన్ పై, అమెరికా –ఇజ్రాయిల్ దేశాల సంయుక్త సామ్రాజ్యవాద దాడులను ఖండించాలని ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు, సి.పి.ఐ(ఎం–ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ విజ్ఞప్తి చేశారు .అమెరికన్ సామ్రాజ్యవాద దాడులను నిరసిస్తూ శుక్రవారం సూర్యాపేట కొత్త బస్టాండ్ వద్ద ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ, అరబ్ దేశాలలో ఉన్న ఆయిల్,సహజ వాయువుల దోచుకొనుట కొరకు ట్రంప్ కుట్రలు అన్నారని ఆరోపించారు . ఒక కుక్కను చంపాలంటే పిచ్చికుక్క అని ప్రచారం చేయాలని సామెతను ఆధారం చేసుకుని, ట్రంప్ తను ఏ దేశంలో అయితే దోపిడీ చేయాలనుకుంటున్నాడో, ఆ దేశం పై రకరకాల దుర్మార్గపు ప్రచారాలను, తన పెయిడ్ వార్తా సంస్థల ద్వారా ప్రపంచానికి చాటి, ఆ తర్వాత ఆదేశాలపై దాడి చేయడం ట్రంప్ కు సహజ అలవాటైపోయిందని ఆయన ఆరోపించారు. వెనుజులపై దాడి చేసిన ఇరాన్ పై దాడి చేసిన తన గోబెల్స్ ప్రచారం ద్వారా ప్రపంచాన్ని నమ్మించి దాడులు చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలను మరిచిన ట్రంప్ కనీసం పాఠశాలలను కూడా వదిలిపెట్టకుండా మిస్సైల్స్ దాడి చేయడం ద్వారా ఒక పాఠశాలలో 185 మంది పిల్లలు అందులో 165 మంది బాలికలు మరణించడం ట్రంప్ అరాచకానికి అద్దం పడుతుందని ఆయన అన్నారు. ఇంతటి హేయమైన చర్యలకు,దుర్మార్గాలకు పాల్పడుతున్న అమెరికన్ సామ్రాజ్యవాదులను, ఆయనకు తొత్తులుగా దళారులుగా వ్యవహరిస్తున్న భారత్,ఇజ్రాయిల్ పాలకుల చర్యలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో ఖండించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సామెతను ఆధారం చేసుకుని, ట్రంప్ తను ఏ దేశంలో అయితే దోపిడీ చేయాలనుకుంటున్నాడో, ఆ దేశం పై రకరకాల దుర్మార్గపు ప్రచారాలను, తన పెయిడ్ వార్తా సంస్థల ద్వారా ప్రపంచానికి చాటి, ఆ తర్వాత ఆదేశాలపై దాడి చేయడం ట్రంప్ కు సహజ అలవాటైపోయిందని ఆయన ఆరోపించారు. వెనుజులపై దాడి చేసిన ఇరాన్ పై దాడి చేసిన తన గోబెల్స్ ప్రచారం ద్వారా ప్రపంచాన్ని నమ్మించి దాడులు చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలను మరిచిన ట్రంప్ కనీసం పాఠశాలలను కూడా వదిలిపెట్టకుండా మిస్సైల్స్ దాడి చేయడం ద్వారా ఒక పాఠశాలలో 185 మంది పిల్లలు అందులో 165 మంది బాలికలు మరణించడం ట్రంప్ అరాచకానికి అద్దం పడుతుందని ఆయన అన్నారు. ఇంతటి హేయమైన చర్యలకు,దుర్మార్గాలకు పాల్పడుతున్న అమెరికన్ సామ్రాజ్యవాదులను, ఆయనకు తొత్తులుగా దళారులుగా వ్యవహరిస్తున్న భారత్,ఇజ్రాయిల్ పాలకుల చర్యలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో ఖండించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య, టియుసిఐ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ గొడ్డలి నరసయ్య,శేషగిరి, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు భీమనపల్లి ప్రకాష్, జిల్లా సహాయ కార్యదర్శి నితిన్, నవీన్, నారాయణ,బాలస్వామి,పజ్జూరి రేణుక తదితరులు పాల్గొన్నారు.సామెతను ఆధారం చేసుకుని, ట్రంప్ తను ఏ దేశంలో అయితే దోపిడీ చేయాలనుకుంటున్నాడో, ఆ దేశం పై రకరకాల దుర్మార్గపు ప్రచారాలను, తన పెయిడ్ వార్తా సంస్థల ద్వారా ప్రపంచానికి చాటి, ఆ తర్వాత ఆదేశాలపై దాడి చేయడం ట్రంప్ కు సహజ అలవాటైపోయిందని ఆయన ఆరోపించారు.

# నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ కళాశాల ఆడిటోరియం నందు సైబర్ భద్రత పై అవగాహన కార్యక్రమాల నిర్వహించిన జిల్లా సైబర్ టీం బృందం

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల పోలీస్ సైబర్ సెక్యూరిటీ విభాగం ఇన్స్పెక్టర్ వారి సిబ్బంది మరియు నంద్యాల 3 టౌన్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ కళాశాల ఆడిటోరియం నందు నంద్యాల సబ్ డివిజన్ లోని జి ఎం ఎస్ కె/ డబ్ల్యూ ఎం ఎస్ కె లకు సైబర్ భద్రత,సైబర్ నేరాల నియంత్రణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా నంద్యాల పోలీస్ సైబర్ సెక్యూరిటీ విభాగం ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి ,3 టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ మాట్లడుతూ మీ మొబైల్స్ ఫోన్ లలో ఏ కొత్త లింక్ మరియు ఏపీకె ఫైల్ వచ్చిన క్లిక్ చేయవద్దు అని తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణకు ముందుగా వ్యక్తిగత నియంత్రణ అవసరం.సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచి కొరకు ఉపయోగించాలని తెలిపారు. మీ యొక్క వ్యక్తిగత సమాచారం పంచుకోరాదు అని తెలిపారు. ముఖ్యంగా బ్యాంకు ఖాతా నంబర్లు,ఓటిపి, పాస్వర్డ్స్,వ్యక్తిగత ఫోటోలు తదితర విషయాలను ఇతరులతో చెప్పకపోవడం మంచిదన్నారు.



ప్రత్యేకమైన సందర్భాలను పండుగలను దృష్టిలో పెట్టుకొని ఫ్రీ గిఫ్ట్ అంటూ మెసేజ్ లు వచ్చినప్పుడు స్పందించరాదు. మీ వాట్స్ యాప్ లకు తెలియని నంబర్ ల ద్వారా కాల్స్ మరియు మెసేజ్ లు,లింక్ లు వచ్చినపుడు అప్రమత్తతో వ్యవహరించండి. మోసపూరిత లోన్ యాప్ ల గురించి,మోసపూరిత ఉద్యోగ ప్రకటనలు మొదలగు వాటిపై అప్రమత్తంగా ఉండాలి. ఎవరైనా కాల్ చేసి మీకు లోన్ శాంక్షన్ అయింది లోన్ అమౌంట్ పొందాలి అంటే కొన్ని రకాల ఫీజు చెల్లించాలి అంటే వారు మిమ్మల్ని మోసం చేస్తున్నట్లు గ్రహించాలన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 అనే నంబర్ కు సమాచారం ఇవ్వాలని




తెలియజేశారు. పై సమాచారాన్ని మీ గ్రామ మరియు వార్డులలోని ప్రజలకు తెలియజేసి ప్రజలను సైబర్ నేరాల బారిన పడకుండా చైతన్యవంతం చేయాలని, అలాగే మీరు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే పోలీసులను ఆశ్రయించలేని వారు మీ గ్రామ మరియు వార్డు నందు గల మహిళా పోలీసులను(జి ఎం ఎస్ కె /డబ్ల్యూ ఎం ఎస్ కె)సంప్రదించి వారి సహాయం పొందవచ్చు అని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లతో పాటు సైబర్ క్రైమ్ టీం సభ్యులు శ్రీనివాసులు, ఈశ్వర్ సోషల్ మీడియా టీం సభ్యులు అమీర్ సబీనా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనప్రగతి ప్రణాళిక అమలులో అందరూ భాగస్వామ్యం కావాలి







**కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్**

కేసముద్రం, మార్చి 06

పట్టణాలు, గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనప్రగతి ప్రణాళిక పేరుతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు తెలిపారు. కేసముద్రం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలోని రైతు వేదికలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ టి.శ్రీనివాస రావు అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావులు కౌన్సిలర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రజా పాలనప్రగతి ప్రణాళికను రూపొందించిందన్నారు. పట్టణాలు, గ్రామాలు సమానంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో, మౌలిక వసతుల కల్పన, పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత కల్పించినట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో పరిశు భ్రత, శానిటేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వార్డులు, కాలనీ వీధులు పరిశు భ్రంగా ఉండేలా మున్సిపల్ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని, ప్రతి పౌరుడు కూడా పరిశుభ్రతను కాపాడటంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా వచ్చే 99 రోజులలో పట్టణాభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్యం



వంటి అంశాల్లో స్పష్టమైన మార్పులు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జాటోత్ సుజాత, ధరావత్ కిషోర్, దూడపాక కృష్ణ, రావుల వినయ్ రెడ్డి, కనుకుల సుభద్ర, వేముల భారతి, మేకల శారద, ఆగే రాము, తరాల వీరేష్, బానోత్ అరుణ కుమారి, బానోత్ విజయ, వల్లందాస్ ఉమ, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహానికి పట్టాభిషేకం.. రాజ్యసభ బరిలో 'వేమన్న'



**రేవంత్ రెడ్డి నమ్మకానికి ప్రాణం-దశాబ్దాల అనుబంధానికి దక్కిన గౌరవం.**

**హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన కేసముద్రం మండల శ్రేణులు**

కేసముద్రం, మార్చి 06

రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ మనుషుల మధ్య ఉండే నమ్మకం, ప్రాణప్రదమైన స్నేహం ఎప్పటికీ విడదీయలేనిది. దానికి సజీవ సాక్ష్యమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డిల అనుబంధం. తెలంగాణ రాజకీయ యవనికపై వీరిద్దరి ప్రయాణం ఒక అద్భుత కావ్యం. కష్టాల్లో తోడుగా, కన్నీళ్లలో నీడగా, ప్రతి అడుగులోనూ ఒకరికొకరు వెన్నుదన్నుగా నిలుస్తూ "స్నేహమంటే ఇదేరా" అని చాటిచెప్పిన ఈ అరుదైన బంధానికి నేడు సమున్నత గౌరవం దక్కింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన



ప్రాణ స్నేహితుడు, రాజకీయ సహచరుడు వేం నరేందర్ రెడ్డిని రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక చేయడం ద్వారా స్నేహానికి పట్టాభిషేకం చేశారు.దనామినేషన్ వేళ.. సొంతగడ్డ ఆత్మీయతల వేడుక: తెలంగాణ శాసనసభలో రాజ్యసభ అభ్యర్థిగా వేం నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసిన సందర్భం ఒక పండుగలా సాగింది. ఎన్నో ఏళ్లుగా విడదీయలేని బంధాన్ని కొనసాగిస్తున్న కేసముద్రం మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు తమ అభిమాన నాయకుడిని అభినందించేందుకు భారీగా తరలివచ్చారు. ముఖ్యంగా కేసముద్రం మండలానికి చెందిన నాయకుడు సమ్మిగౌడ్, వేం నరేందర్ రెడ్డిని కలిసి భారత రాజ్యాంగ ప్రతిని అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. "వేమన్న రాజ్యాంగబద్ధమైన పదవిలోకి వెళ్లడం మా ప్రాంతానికే గర్వకారణం. పదవులు మనుషులను



వెతుక్కుంటూ వస్తాయి అనడానికి నరేందర్ రెడ్డి ఒక ఉదాహరణ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల ఆయన చూపిన అచంచల విశ్వాసానికి, విధేయతకు దక్కిన ప్రతిఫలం ఇది. స్నేహం కోసం ప్రాణమిచ్చే వ్యక్తులు అరుదుగా ఉంటారు, అలాంటి వారిలో వేమన్న ఒకరు. దేశ అత్యున్నత సభలో ఆయన గళం వినిపించడం తెలంగాణకే గౌరవం" అని ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కష్టాల్లో ఉన్నప్పుడు నరేందర్ రెడ్డి ఎలాగైతే వెన్నంటి నిలిచారో, నేడు ముఖ్యమంత్రిగా తన స్నేహితుడికి తగిన గౌరవం ఇచ్చి రాజకీయాల్లో కొత్త చరిత్రను లిఖించారని కేసముద్రం మండల శ్రేణులు కొనియాడుతున్నాయి. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు కృషి చేయాలి










**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**మహబూబాబాద్, మార్చి 06**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుకు చేరేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై మహబూబాబాద్ ఐడీఓసి కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావు, శాసన సభ్యులు మురళి నాయక్, దొంతి మాధవరెడ్డి, రాజేందర్ రెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ నెల 6వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల కొరతను తీర్చాలని, అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని చెప్పారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో కూడా వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి కొరత ఉండకుండా చూడాలని సూచించారు. ఉపయోగంలో లేని వైద్య పరికరాలను తొలగించి, అవసరమైన పరికరాలకు తగిన సిబ్బందిని నియమించి వాటిని సమర్థంగా వినియోగంలోకి తేవాలని పేర్కొన్నారు. పాఠశాలల వాహనాలు ఫిట్ నెస్ లేకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. జిపిఆర్ఎస్ ద్వారా పాఠశాలల వాహనాలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. స్లమ్ ఏరియాల్లో నివసిస్తున్న ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి, ఎక్కడైనా నిధులు మంజూరు సమస్య ఉంటే నివేదికలు పంపాలని తెలిపారు. ప్రతి హస్టల్ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించి తనిఖీలు చేయాలని, విద్యార్థులతో కలిసి భోజనాలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని తెలిపారు. మార్చి నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, గ్రౌండ్ కాని ఇండ్లు లబ్ధిదారుల నుండి అంగీకారాన్ని తీసుకుని రద్దు చేయాలని తెలిపారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కార స్థితిని దరఖాస్తుదారులు తెలుసుకునేలా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి సమాచారం వారి సెల్‌ఫోన్లకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలికల వసతి గృహాల్లో ఇన్సినిరేటర్లు ఏర్పాటు చేయాలని, మండల స్థాయిలో ఆరోగ్య సదస్సులు నిర్వహించి వైద్య పరీక్షలు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. అలాగే గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఛైర్మన్‌లకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అవమానకరమైన రైతు జీవితం, జీవనోపాధి తాకట్టు

**పల్లె వెలుగు**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా సామ్రాజ్యవాద ఆదేశాలకు లొంగిపోయి, భారతదేశ సార్వభౌమత్వాన్ని రాజీ ద్వారా అవమానకరమైన, ఏకపక్ష వాణిజ్య ఒప్పందానికి అంగీకరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా సామ్రాజ్యవాద ఆదేశాలకు లొంగిపోయి, భారతదేశ సార్వభౌమత్వాన్ని రాజీ ద్వారా అవమానకరమైన, ఏకపక్ష వాణిజ్య ఒప్పందానికి అంగీకరించారు. డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' ద్వారా ఏకపక్షంగా ప్రకటించిన ఒప్పందాన్ని మోడీ తన 'ఎక్స్'లో స్వాగతించారు. రష్యా చమురు కొనుగోలు ఆపడానికి మోడీ అంగీకరించారని, అమెరికా 18% తగ్గించిన పరస్పర సుంకాన్ని వసూలు చేస్తుందని, భారత్ తన సుంకాలను, నాన్-టారిఫ్ అడ్డంకులను సున్నాకి తగ్గిస్తుందని, తమ దేశ ఇంధనం, సాంకేతికత, వ్యవసాయం, బొగ్గు, అనేక ఇతర ఉత్పత్తులకు అదనంగా 500 బిలియన్ డాలర్లకు పైగా కొనడానికి కట్టుబడి ఉన్నారని ప్రకటించారు. మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులకు ఇప్పుడు తగ్గిన సుంకం ఉండటం పట్ల మోదీ ఆనందం వ్యక్తం చేశారు. దేశంలోని 1.4 బిలియన్ల ప్రజల తరఫున ట్రంప్‌కు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంటులో లేదా రాష్ట్రాలతో ఎటువంటి చర్చ లేకుండా ఈ ఒప్పందం రహస్య ముసుగులో కుదిరింది. భారతీయ జనతా పార్టీ నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) ప్రభుత్వం ప్రాతినిధ్యం వహిస్తున్న పాలకవర్గం దేశంలోని లక్షలాది మంది రైతుల జీవితాలు, జీవనోపాధి పట్ల అపరిమితమైన మార్కెట్ ప్రాప్యత, అపరిమిత లాభాలు, ఆందోళన లేకపోవడం అనే వాగ్దానంతో సామ్రాజ్యవాదానికి రెడ్ కార్పెట్ పరుస్తున్నది. అప్పట్లో ఆర్థిక తిరోగమనానికి ప్రత్యక్ష వలస పాలన కారణమైతే, అసమాన వాణిజ్య ఒప్పందాలు ఇప్పుడు అలాంటి ప్రభావాన్ని సృష్టిస్తాయి. రైతుల భయాలను అమెరికా-భారత్ సంయుక్త ప్రకటన ధృవీకరిస్తోంది. బీజేపీ-ఎన్డీఏ ప్రభుత్వం భారత్ రైతుల జీవితాలను, జీవనోపాధిని తాకట్టు పెట్టింది. ఇది మరోసారి అమెరికా సామ్రాజ్యవాదానికి, దేశీయ గుత్తాధిపత్యాలకు తన పూర్తి విధేయతను ప్రదర్శించింది. ఇప్పటికే, 2024-25 కాలంలో (అక్టోబర్ నుంచి సెప్టెంబర్ వరకు) భారతదేశ పత్తి దిగుమతులు 4.13 మిలియన్ బేళ్లకు పెరిగాయి. 2023-24, 2024-25 మధ్య 856,000 బేళ్లు 200 శాతం పెరిగి అమెరికా అతిపెద్ద ఎగుమతిదారుగా అవతరించింది. బ్రెజిల్, ఆస్ట్రేలియా వరుసగా 854,000, 849,000 బేళ్లను ఎగుమతి చేశాయి. ట్రంప్ సుంకాల యుద్ధం ఒత్తిడికి తలొగ్గి, దిగుమతులు విపరీతంగా పెరిగినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం 2025-26లో పత్తిపై 11 శాతం దిగుమతి సుంకం మినహాయింపును ప్రకటించింది. ఫలితంగా అమెరికా నుంచి దిగుమతులు 95 శాతం పెరిగాయి. అమెరికా నుంచి ముడి పత్తిని నిరంతరం దిగుమతి చేసుకోవడం వల్ల భారతీయ రైతులకు మరింత ధర తగ్గుతుంది. సంక్షోభంలో ఉన్న, ఆత్మహత్యలకు గురయ్యే పత్తి పొలాలు తీవ్ర రుణభారాన్ని, రైతుల ఆత్మహత్యలను పెంచుతాయి. తెలంగాణ రైతు సంఘం ప్రతినిధి బృందం ఆదిలాబాద్ ప్రాంతాన్ని సందర్శించినప్పుడు, పత్తి, సోయాబీన్ ధరలు తగ్గడాన్ని గమనించింది. ఇది అమెరికా మనదేశానికి ఎగుమతి చేయడానికి ఎదురుచూస్తున్న మరొక పంట. భారతదేశానికి అమెరికా నుంచి ముడి పత్తిని కొనుగోలు చేసే సౌకర్యం ఉన్నది. అప్పుడు దాని పూర్తయిన వస్త్ర ఉత్పత్తుల ఎగుమతులు సున్నా శాతం పరస్పర సుంకంతో అంగీకరిస్తారు. భారత్-అమెరికా స్వేచ్ఛా వాణిజ్య మధ్యంతర ఒప్పందం ఖరారైనప్పుడు, బంగ్లాదేశ్‌కు విస్తరించిన రాయితీల మాదిరిగానే మన దేశం దానిని చక్కగా ముద్రిస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించినప్పుడు బీజేపీ-ఎన్డీఏ ప్రభుత్వ ఉద్దేశాలను స్పష్టం చేశారు. వ్యవసాయం అమెరికా వాణిజ్య ఒప్పందం పరిధిలో లేదు, ప్రధానమంత్రి రైతుల ప్రయోజనాలకు ఎప్పుడూ రాజీ పడరు అనే అబద్ధాలను ఇది పూర్తిగా బహిర్గతం చేస్తున్నది. వ్యవసాయ రంగంలో అమెరికాకు ఎటువంటి రాయితీలు ఇవ్వలేదని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. భారత్-అమెరికా సంయుక్త ప్రకటన మొదటి పేరా దీనికి విరుద్ధంగా చూపిస్తున్నది. వాస్తవానికి, పెద్ద అమెరికన్ వ్యవసాయ వ్యాపారాలు, రైతుల నుంచి చౌకైన, అధిక సబ్సిడీ ఉత్పత్తులు భారత మార్కెట్లను ముంచెత్తుతాయి. దీని వలన ధరలు పడిపోతాయి. రాబోయే ఐదేండ్లలో అమెరికా నుంచి 500 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను కొనుగోలు చేయడానికి భారత్ కట్టుబడి ఉన్నది. అంటే ఈ ఒప్పందం ప్రకారం ప్రతి సంవత్సరం 100 బిలియన్ డాలర్ల కొనుగోళ్లు చేయాల్సి ఉంటుంది. భారత్‌తో వాణిజ్య లోటును అధిగమించడానికి అమెరికా ఈ ఒప్పందాన్ని ఉపయోగిస్తున్నది. అటువంటి అసమాన ఒప్పందం కోసం మనదేశంపై ఒత్తిడి తెస్తున్నది. భారత్ ఎగుమతులు ప్రారంభంలో అమెరికా నుంచి సుమారు 2.5% తక్కువ సుంకాలను ఎదుర్కొన్నప్పటికీ, అమెరికా తరువాత ఏకపక్షంగా ఈ సుంకాలను 25%, కొన్ని వస్తువులపై 50%కి పెంచింది. ఇప్పుడు దానిని 18%కి తీసుకువచ్చింది. అమెరికా మనదేశానికి ఎగుమతి చేయడానికి ఎదురుచూస్తున్న మరొక పంట. భారతదేశానికి అమెరికా నుంచి ముడి పత్తిని కొనుగోలు చేసే సౌకర్యం ఉన్నది. అప్పుడు దాని పూర్తయిన వస్త్ర ఉత్పత్తుల ఎగుమతులు సున్నా శాతం పరస్పర సుంకంతో అంగీకరిస్తారు. భారత్-అమెరికా స్వేచ్ఛా వాణిజ్య మధ్యంతర ఒప్పందం ఖరారైనప్పుడు, బంగ్లాదేశ్‌కు విస్తరించిన రాయితీల మాదిరిగానే మన దేశం దానిని చక్కగా ముద్రిస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించినప్పుడు బీజేపీ-ఎన్డీఏ ప్రభుత్వ ఉద్దేశాలను స్పష్టం చేశారు. వ్యవసాయం అమెరికా వాణిజ్య ఒప్పందం పరిధిలో లేదు, ప్రధానమంత్రి రైతుల ప్రయోజనాలకు ఎప్పుడూ రాజీ పదరు అనే అబద్ధాలను ఇది పూర్తిగా బహిర్గతం చేస్తున్నది. వ్యవసాయ రంగంలో అమెరికాకు ఎటువంటి రాయితీలు ఇవ్వలేదని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. భారత్-అమెరికా సంయుక్త ప్రకటన మొదటి పేరా దీనికి విరుద్ధంగా  ఇది అసలు సుంకం కంటే ఏడు రెట్లు ఎక్కువ. చైనా, బ్రెజిల్, ఇతర దేశాలు ట్రంప్ బలవంతపు సుంకాలకు లొంగడానికి నిరాకరించినప్పటికీ, సామ్రాజ్యవాదంతో సహకరించిన వారసత్వానికి కట్టుబడి ఉన్న బీజేపీ మరోసారి భారత్ ప్రజలను మోసం చేసింది.

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి.

# మూసీ తీరాన బస్తీ పోరాటం కాంగ్రెస్ ప్రభుత్వం బడుగుల బతుకులను బుగ్గి చేస్తున్నది



**పల్లె వెలుగు**

హైదరాబాద్ మహానగరంలో పేదలు ఉండటానికి వీల్లేదని కంకణం కట్టుకున్నట్టుగా వ్యవహరిస్తున్నది. హైడ్రా పేరుతో, మూసీ పరీవాహక ప్రాంత అభివృద్ధి పేరుతో ఇండ్లు కూల్చుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగుల బతుకులను బుగ్గి చేస్తున్నది. హైదరాబాద్ మహానగరంలో పేదలు ఉండటానికి వీల్లేదని కంకణం కట్టుకున్నట్టుగా వ్యవహరిస్తున్నది. హైడ్రా పేరుతో, మూసీ పరీవాహక ప్రాంత అభివృద్ధి పేరుతో ఇండ్లు కూల్చుతున్నది. గరీబోళ్లకు నిలువనీడ లేకుండా చేస్తున్నది. కష్టపడి కొనుక్కుని, దశాబ్దాలుగా నివాసం ఉంటున్న చిన్నపాటి ఇండ్లను కూడా వదిలిపెట్టడంలేదు. ఎప్పుడు ఏ బస్తీలో బుల్డోజర్ల శబ్దాలు ప్రతిధ్వనిస్తాయో, ఏ నిద్దురపోతున్న వేకువజాముననే రోడ్డున పడాల్సి వస్తుందో అని ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. హైదరాబాద్ నగరమంటే కొందరు హైటెక్ సిటీని చూపిస్తారు. ఆకాశాన్ని తాకినట్టు ఉండే హైరైజ్ బిల్డింగ్‌లను చూపిస్తారు. హైదరాబాద్ అంటే ఇదేనా? ఈ బడాబాబులేనా నగరవాసులంటే? కాదు.. దీపం కింది నీడలా, ఈ నగర బస్తీల్లో నివసిస్తున్న లక్షలాది మంది నిరుపేదలు ఉన్నారు. వారే అసలైన నగర వాసులు. అసలైన హైదరాబాద్ అంటే బస్తీలే. వారే ఈ నగర నిర్మాతలు. బస్తీవాసులు లేకపోతే ఈ నగర జీవనం స్తంభించి పోతుంది.. నగరం నరకమవుతుంది. బస్తీలపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నది. బస్తీల జనాన్ని మనుషుల్లా పరిగణించడంలేదు. గౌరవప్రదమైన, మానవీయమైన కనీస జీవన వసతులు ఉండాలని గుర్తించడంలేదు. బస్తీ ప్రజలవి రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు.. కానీ సరైన విధంగా నిలువ నీడ ఉండదు. ఉన్నా, ఎంతకాలం ఉంటుందో తెలువదు. ఏ రోజు ఎవరు ఇండ్ల మీద పడి వెళ్లగొడుతారోనని బిక్కుబిక్కుమంటూ బతుకుతారరు. కనీస పారిశుధ్య వసతి కూడా లేని వాడలు కోకొల్లలు. ఎవరో స్థానిక నాయకుడు తానే భద్రత కల్పిస్తున్ననే భరోసా ఇస్తుంటే, తప్పనిసరి పరిస్థితుల్లో అతడి అనుచరులుగా మారి, వారు చెప్పిన పనులు చేసి పెడుతూ, రౌడీలుగా ముద్ర పడిన అమాయక యువత ఎందరో ఉన్నారు. పిల్లలకు కడుపు నిండా తిండి కూడా పెట్టలేని దీనస్థితి బస్తీ వాసులది. తమ బతుకులు ఎట్లా తెల్లారినా సరే, కనీసం పిల్లల భవిష్యత్తు బాగుండాలని ప్రతి తల్లి, తండ్రి కోరుకుంటారు. కానీ వారికి కూడా తమగతే పడుతుందని తెలిసినప్పుడు కడుపు తరుక్కుపోతుంది. బస్తీ ప్రజల ఇండ్ల పక్కనే బడాబాబుల బిడ్డలు కార్లలో వెళ్తుంటే, కార్పొరేట్ స్కూళ్లలో చదువుతుంటే, బస్తీ పిల్లలకు కనీసం నడిచి వెళ్లినా నాణ్యమైన విద్య అందని దుస్థితి. బస్తీ వాసుల పిల్లలు చదివే బడులంటే సర్కార్‌కు చిన్న చూపు. ఇట్లా చెప్పుకుంటూ పోతే గల్లీల్లోని గరీబోళ్ల కథ పెద్దదే. భద్రత కల్పిస్తున్ననే భరోసా ఇస్తుంటే, తప్పనిసరి పరిస్థితుల్లో అతడి అనుచరులుగా మారి, వారు చెప్పిన పనులు చేసి పెడుతూ, రౌడీలుగా ముద్ర పడిన అమాయక యువత ఎందరో ఉన్నారు. పిల్లలకు కడుపు నిండా తిండి కూడా పెట్టలేని దీనస్థితి బస్తీ వాసులది. తమ బతుకులు ఎట్లా తెల్లారినా సరే, కనీసం పిల్లల భవిష్యత్తు బాగుండాలని ప్రతి తల్లి, తండ్రి కోరుకుంటారు. కానీ వారికి కూడా తమగతే పడుతుందని తెలిసినప్పుడు కడుపు తరుక్కుపోతుంది. బస్తీ ప్రజల ఇండ్ల పక్కనే బడాబాబుల బిడ్డలు కార్లలో వెళు ంటే, కార్పొరేట్ స్కూళ్లలో చదువుతుంటే, బస్తీ పిల్లలకు కనీసం నడిచి వెళ్లినా నాణ్యమైన విద్య అందని దుస్థితి. బస్తీ వాసుల పిల్లలు చదివే బడులంటే సర్కార్‌కు చిన్న చూపు. ఇట్లా చెప్పుకుంటూ పోతే గల్లీల్లోని గరీబోళ్ల కథ పెద్దదే. 'కానీ ఎంతకాలమని ఇట్లా బాధపడుతూ కాలం గడుపుదాం? మన బతుకులు, మన పిల్లల బతుకులు ఎవరో వచ్చి మార్చాలనుకుంటే ఎన్నటికీ మారవు. అనైక్యత, చైతన్యరాహిత్యమే పేద ప్రజలను ఎదగకుండా తొక్కి పెడుతున్నది. కలిసికట్టుగా వ్యవహరిస్తే, తగిన కార్యాచరణ చేపడితే, మని బతుకులు మారుతాయి. మన పిల్లలకూ బంగారు భవిష్యత్తు ఇవ్వవచ్చు. మన పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్దవచ్చు. నగరమంతటా మూడు వేల బస్తీల్లో లక్షలాది మంది కష్టజీవులు ఉన్నారు. మనం సమైక్యంగా గర్జిస్తే, ప్రభుత్వం దిగిరాకతప్పదు' మన శక్తి అంతటిది. వారు చెప్పిన పనులు చేసి పెడుతూ, రౌడీలుగా ముద్ర పడిన అమాయక యువత ఎందరో ఉన్నారు. పిల్లలకు కడుపు నిండా తిండి కూడా పెట్టలేని దీనస్థితి బస్తీ వాసులది. తమ బతుకులు ఎట్లా తెల్లారినా సరే, కనీసం పిల్లల భవిష్యత్తు బాగుండాలని ప్రతి తల్లి, తండ్రి కోరుకుంటారు. కానీ వారికి కూడా తమగతే పడుతుందని తెలిసినప్పుడు కడుపు తరుక్కుపోతుంది. బస్తీ ప్రజల ఇండ్ల పక్కనే బడాబాబుల బిడ్డలు కార్లలో వెళు ంటే, కార్పొరేట్ స్కూళ్లలో చదువుతుంటే, బస్తీ పిల్లలకు కనీసం నడిచి వెళ్లినా నాణ్యమైన విద్య అందని దుస్థితి. మనందరం కలిసికట్టుగా ఉందాం. మన కష్టాలు ఒక్కటే, మన బతుకులు ఒక్కటే. వాటి పరిష్కారాలు ఏమిటనేది మాట్లాడుకుందాం. కలిసి కట్టుగా కార్యాచరణ చేపడుదాం. ప్రభుత్వం మూసీ ఒడ్డును సుందరీకరించే ముందు మూసీలోకి వస్తున్న పరిశ్రమల కాలుష్యాన్ని పూర్తిగా అరికట్టాలి. మూసీ సుందరీకరణలో బస్తీ ప్రజలను భాగస్వామ్యం చేయాలి. బలవంతపు తొలగింపులు ఉంటే భూసేకరణ చట్టం-2013 ప్రకారం పరిహారం ఇవ్వాలి. బస్తీ ప్రజల ఇండ్ల పక్కనే బడాబాబుల బిడ్డలు కార్లలో వెళు ంటే, కార్పొరేట్ స్కూళ్లలో చదువుతుంటే, బస్తీ పిల్లలకు కనీసం నడిచి వెళ్లినా నాణ్యమైన విద్య అందని దుస్థితి. మనందరం కలిసికట్టుగా ఉందాం. మన కష్టాలు ఒక్కటే, మన బతుకులు ఒక్కటే. వాటి పరిష్కారాలు ఏమిటనేది మాట్లాడుకుందాం. కలిసి కట్టుగా కార్యాచరణ చేపడుదాం. ప్రభుత్వం మూసీ ఒడ్డును సుందరీకరించే ముందు మూసీలోకి వస్తున్న పరిశ్రమల కాలుష్యాన్ని పూర్తిగా అరికట్టాలి. మూసీ అంటే హైదరాబాద్‌లో మాత్రమే ప్రవహించే నది అనే అపోహను తొలగించి, దిగువ మూసీ పరివాహక ప్రాంతంలో శతాబ్దాలుగా ఉన్న కత్వా వ్యవస్థను పునరుద్ధరించి అభివృద్ధి పరచాలి. మూసీ సరిహద్దును నిర్ణయించి మార్కింగ్ చేపట్టాలి. వీటన్నింటిపై చర్చించేందుకు ఈ నెల 7న సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ వేదికగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నాం. హాజరు కాగలరు. మన హక్కులకై పోరాడుదాం.

# విద్యాకమిషన్ నివేదికలో కుట్రలు




**(పల్లె వెలుగు):**

సామాన్యుల చదువుల సర్కారు బడి అస్తిత్వానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఎసరు తెస్తున్నది. చికిత్స చేస్తామంటూ ఆ ముసుగులో ఉసురు తీసేందుకు ఉరుకులాడుతున్నది. విద్యాకమి షన్ నివేదిక వివాదాస్పదం కావడమే ఇందుకు నిదర్శనం. సామాన్యుల చదువుల సర్కారు బడి అస్తిత్వానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఎసరు తెస్తున్నది. చికిత్స చేస్తామంటూ ఆ ముసుగులో ఉసురు తీసేందుకు ఉరుకులాడుతున్నది. విద్యాకమి షన్ నివేదిక వివాదాస్పదం కావడమే ఇందుకు నిదర్శనం. పేద పిల్లలను చదువులకు దూరం చేసేలా ప్రణాళికలు అమలు చేయాలని పాలక పెద్దలు చూస్తున్నట్టు కనిపిస్తున్నది. సీఎం రేవంత్‌రెడ్డి తన వద్దనే అట్టిపెట్టుకున్న వివిధ శాఖల్లో ముఖ్యమైన విద్యాశాఖ కూడా ఉన్నదన్న సంగతి మనం గుర్తుచేసుకోవాలి. కానీ విద్యా వ్యవస్థ పట్ల ఆయనకు ఏ మాత్రం శ్రద్ధ ఉన్నదో గతంలో ఓయూ వంటి విద్యా వేదికలపైనే ఆయన ప్రవచనాలు తేటతెల్లం చేశాయి. ఇక ప్రభుత్వం నియమించిన విద్యా కమిషన్ నివేదికలో సిఫారసులు సీఎం అభిప్రాయాలే అనే విషయం బహిరంగ రహస్యమే. నివేదికపై విద్యావేత్తలు, ఉపాధ్యాయుల్లో పెద్దఎత్తున చర్చ జరుగుతున్నది. సర్కార్ రక్షణ నుంచి పేదల చదువును దూరం చేయడం ఎవరికి ప్రయోజనకరమో తెలియంది కాదు. కమిషన్ సిఫారసులను చూస్తుంటే అసలు అనుమానాలు కలుగకమానవు. కాంగ్రెస్ పాలనలో తుగ్లక్ చర్యలు రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్నాయి. విద్యావ్యవస్థ అస్తవ్యస్తమైంది. వింత ప్రయోగాల కోసం కీలకమైన విద్యారంగమే దొరికిందా? ఇటీవల సీఎంకు విద్యాకమిషన్ నివేదిక సమర్పించింది. ఆ నివేదికలో సిఫారసులు హాస్యాస్పదంగా ఉన్నాయని విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో కమిషన్ అధికారులు వెబ్‌సైట్ నుంచి ఆ నివేదికను తొలగించి, మళ్లీ అప్‌లోడ్ చేశారు. ఈ గందరగోళం అంతా చూస్తుంటే నివేదిక ఎంత అనాలోచితంగా తయారుచేశారో తెలిసిపోతున్నది. ఇక నివేదికలో వింత విషయాలను గమనిద్దాం. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే లక్ష్యంతో రూపొందించినట్టుగా ఉన్నాయి. ఉదాహరణకు డిగ్రీ గురుకులాలను రద్దు చేయాలని, కొత్త కాలేజీలను ఏర్పాటు చేయవద్దని, ఉపాధ్యాయులను శాశ్వత ప్రాతిపదికన నియమించకూడదని, కాంట్రాక్టు పద్ధతిలోనే నియమించాలని, జీతాలు తగ్గించాలని పేర్కొనడం. ఉపాధ్యాయులకు పదోన్నతులు ఉండకూడదని, బదిలీలకు అవకాశం కల్పించవద్దని, డీఎడ్ కోర్సును రద్దు చేయాలని కూడా కమిషన్ నొక్కి మరీ చెప్పింది. మరీ విడ్డూరంగా పాఠశాలల్లో జాతీయ నేతల చిత్రపటాలను ఏర్పాటు చేయవద్దని సూచించింది. అంటే పిల్లలకు చిన్నప్పటి నుంచే మహాత్మా గాంధీజీ, అంబేద్కర్ గురించి బోధించకూడదా? మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పకూడదా? ఇలాంటి సూచనలు చేయడం వింతల్లోకెల్లా వింతనే. ఉద్యోగులు, ఉపాధ్యాయుల జీతభత్యాల వ్యవహారం పీఆర్‌సీ చూసుకుంటుంది. కానీ విద్యాప్రమాణాలు ఎలా పెంచాలో చెప్పండయ్యా అంటే.. టీచర్ల జీతాలు తగ్గించండి అని సూచించే బాధ్యతను కమిషన్ ఎందుకు తలకెత్తుకుందో! అలాగైతే టీచర్లకు పీఆర్సీ, డీఏ బకాయిలు, ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులకు బెనిఫిట్స్, పెన్షనర్లకు బకాయిల గురించి కూడా చెప్పి ఉండాల్సింది కదా! జీతాలు పెంచాలని అడగకుండా, బకాయిలు ఊసెత్తకుండా నోరు మూయించేందుకే కోతల సంగతి ముందుకు తెస్తున్నారా? అనేది ప్రశ్న? తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధతో అనేక చొరవలను చేపట్టారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువుల్లో రాణించేలా గురుకులాలను పెద్దసంఖ్యలో నెలకొల్పారు. కార్పొరేట్ కాలేజీలను తలదన్నేలా బోధన, భోజనం, వసతి సౌకర్యాలు కల్పించారు. విద్య వ్యాపారమైపోయిన ఈ రోజుల్లో పేదింటి పిల్లలకు, చదువును, భవిష్యత్తును అందించేందుకు అన్ని రకాలుగా భరోసా కల్పించారు. హాస్టళ్లలో సన్నబియ్యం బువ్వ పెట్టడంతోపాటు స్కూళ్లలో అల్పాహారం కూడా పెట్టారు. సంక్షేమం పట్ల కేసీఆర్‌కు గల శ్రద్ధ. అలాంటి మానవీయ పథకాన్ని కూడా ఎత్తేసిన కాంగ్రెస్ పాలకులు, ప్రభుత్వ విద్యారంగాన్ని ఉద్ధరిస్తారని ఆశించడం అత్యాశే అవుతుంది. ఈ గందరగోళం అంతా చూస్తుంటే నివేదిక ఎంత అనాలోచితంగా తయారుచేశారో తెలిసిపోతున్నది. ఇక నివేదికలో వింత విషయాలను గమనిద్దాం. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే లక్ష్యంతో రూపొందించినట్టుగా ఉన్నాయి. ఉదాహరణకు డిగ్రీ గురుకులాలను రద్దు చేయాలని, కొత్త కాలేజీలను ఏర్పాటు చేయవద్దని, ఉపాధ్యాయులను శాశ్వత ప్రాతిపదికన నియమించకూడదని, కాంట్రాక్టు పద్ధతిలోనే నియమించాలని, జీతాలు తగ్గించాలని పేర్కొనడం. ఉపాధ్యాయులకు పదోన్నతులు ఉండకూడదని, బదిలీలకు అవకాశం కల్పించవద్దని, డీఎడ్ కోర్సును రద్దు చేయాలని కూడా కమిషన్ నొక్కి మరీ చెప్పింది. మరీ విడ్డూరంగా పాఠశాలల్లో జాతీయ నేతల చిత్రపటాలను ఏర్పాటు చేయవద్దని సూచించింది. అంటే పిల్లలకు చిన్నప్పటి నుంచే మహాత్మా గాంధీజీ, అంబేద్కర్ గురించి బోధించకూడదా? మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పకూడదా? ఆ నివేదికలో సిఫారసులు హాస్యాస్పదంగా ఉన్నాయని విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో కమిషన్ అధికారులు వెబ్‌సైట్ నుంచి ఆ నివేదికను తొలగించి, మళ్లీ అప్‌లోడ్ చేశారు. ఈ గందరగోళం అంతా చూస్తుంటే నివేదిక ఎంత అనాలోచితంగా తయారుచేశారో తెలిసిపోతున్నది. ఇక నివేదికలో వింత విషయాలను గమనిద్దాం. ఇలాంటి సూచనలు చేయడం వింతల్లోకెల్లా వింతనే. ఓ వైపు సర్కారు విద్య సడుగులిరిగిపోతుంటే యంగ్ ఇండియా స్కూల్స్ పెడుతామని ప్రగల్భాలు పలుకుతున్నారు. ఇదంతా 'అమ్మకు అన్నం పెట్టని వాడు.. చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తాను' అని అన్నట్టు ఉన్నది. ప్రభుత్వం విద్యాకమిషన్ సిఫారసులపై స్పష్టమైన వైఖరి వెల్లడించాలి. విమర్శల పాలవుతున్న సిఫారసుల విషయంలో పునరాలోచన చేయడం విద్యార్థుల భవిష్యత్తుకు శ్రేయస్కరం.

# సబ్ కలెక్టర్ హోటళ్లపై ఆకస్మిక దాడులు

**దాడులు నిర్వహించిన ఆదోని ఇంచార్జ్ సబ్ కలెక్టర్ అజయ్ కుమార్.**

**హోటళ్ళు, టిఫిన్ సెంటర్ లపై ముమ్మర తనిఖీలు.**

**34 గృహ అవసర ఎల్పీజీ సిలిండర్లు సీజ్.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని ఆర్డిఓ ఆధ్వర్యంలో ఈరోజు ఆదోని మండలం పెద్ద హరివనం గ్రామంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించబడినవి. నాలుగు బృందాలచే నిర్వహించిన ఈ తనిఖీలలో మొత్తం 15 టిఫిన్ సెంటర్లు మరియు హోటళ్లను పరిశీలించారు.తనిఖీలలో గృహ అవసరాల కోసం వినియోగించాల్సిన 34 డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్లను అక్రమంగా వ్యాపార అవసరాల కోసం వినియోగిస్తున్నట్లు గుర్తించబడింది.దీనిపై సంబంధిత హోటల్ మరియు టిఫిన్ సెంటర్ యజమానులపై నిత్యావసర సరుకుల చట్టం (ఎసెన్షియల్ కమాండ్స్ యాక్ట్) సెక్షన్ 6ఏ కింద కేసులు నమోదు చేసి, వినియోగంలో ఉన్న సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. గృహ అవసరాల కోసం ఉద్దేశించిన డొమెస్టిక్ సిలిండర్లను వ్యాపార అవసరాల కోసం వినియోగించడం చట్టవిరుద్ధమని తెలియ జేయడమైనది. భవిష్యత్తులో ఎవరైనా ఈ విధంగా అక్రమంగా వినియోగించినట్లయితే సిలిండర్లను స్వాధీనం చేసుకోవడమే కాకుండా కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించడమయినది. ఇలాంటి అక్రమాలపై తనిఖీలు భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగుతాయని తెలియజేయడమైనది. ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు డొమెస్టిక్ సిలిండర్లను హోటళ్లకు లేదా ఇతర వాణిజ్య అవసరాలకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించిన పక్షంలో, సంబంధిత డిస్ట్రిబ్యూటర్లపై చట్టపరమైన చర్యలు తీసుకొని వారి లైసెన్సులను రద్దు చేయుటకు చర్యలు చేపట్టబడతాయని తెలియజేయడమైనది. అలాగే, దీపం పథకం కింద ఉచితంగా సరఫరా చేయబడుతున్న సిలిండర్లను ఎవరైనా వినియోగదారులు హోటళ్లకు లేదా వాణిజ్య అవసరాలకు విక్రయిస్తున్నట్లు గుర్తించిన పక్షంలో, వారి సబ్సిడీ రద్దు చేయడమే కాకుండా సంబంధిత ఎల్పీజీ కనెక్షన్లను కూడా రద్దు చేయుటకు చర్యలు తీసుకోబడతాయని ప్రజలు గమనించవలసిందిగా కోరడమైనది.దీపం పథకం కింద ప్రభుత్వం ద్వారా



ఉచితంగా సరఫరా చేయబడుతున్న ఎల్పీజీ సిలిండర్లను డెలివరీ చేసే సమయంలో డెలివరీ బాయ్స్ ఎవరైనా వినియోగదారులతో అమర్యాదగా ప్రవర్తించినా లేదా బిల్లులో చూపిన ధర కంటే ఎక్కువ మొత్తాన్ని వసూలు చేసినా, వినియోగదారులు సంబంధిత సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్, మండల తహసీల్దార్ లేదా జిల్లా పౌర సరఫరాల అధికారికి ఫిర్యాదు చేయవచ్చునని తెలియజేయడమైనది. అదేవిధంగా, తమ ఫిర్యాదులను 1967 టోల్ ఫ్రీ నంబర్ కు కూడా తెలియజేయవచ్చునని ప్రజలకు సూచించడమైనది. జిల్లా పౌర సరఫరాల అధికారి కర్నూలు.

# ప్రభుత్వం, అధికారులు చేసే వెలుగుమట్ల చీకట్లకు కారకులెవరు

**( పల్లె వెలుగు ) :**

చట్టాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని ప్రభుత్వం, అధికారులు చేసే ప్రకటనలు ఎంతటి జుగుప్స, అసహ్యాన్ని కలిగిస్తాయో చెప్పడానికి ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో అధికారులు కూల్చిన ఇండ్ల శకలాలను చూస్తే అర్థమవుతున్నది. చట్టాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని ప్రభుత్వం, అధికారులు చేసే ప్రకటనలు ఎంతటి జుగుప్స, అసహ్యాన్ని కలిగిస్తాయో చెప్పడానికి ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో అధికారులు కూల్చిన ఇండ్ల శకలాలను చూస్తే అర్థమవుతున్నది. యుద్ధంలో బాంబులు పడితే చెల్లాచెదురై చెట్టుకొకరు పుట్టకొకరు అన్నట్టుగా ఉన్న ఆ ప్రాంతాన్ని చూస్తే ఎంతటి పాషాణ హృదయాలనైనా కరిగిస్తుంది. గత నెల 24న తెల్లవారుఝామున 6 గంటలకే ఉన్నపళంగా యుద్ధానికి వచ్చినట్టు వేల మంది పోలీసు బలగాలను వెంటపెట్టుకొని 50 బుల్డోజర్లతో అధికారులు రంగంలోకి దిగారు. ఇండ్లను నేలమట్టం చేసి ఈ ప్రభుత్వ పెద్దలు, అధికారులు తామేదో ఘనకార్యం చేసినట్టు చెప్పుకుంటున్నారు. ఖమ్మం పట్టణ కేంద్రానికి ఆనుకుని ఉన్న వెలుగుమట్ల ప్రాంతంలో 147, 148, 149 సర్వే నంబర్లలోని భూమి భూదానోద్యమకర్త వినోబాభావే పిలుపుతో ఒకప్పటి భూస్వాములు ఇచ్చిన భూదాన భూములు . వివిధ రకాల పనులు చేస్తూ అద్దె ఇండ్లలో పనిచేస్తున్న పేదలకు ఇవ్వాలని గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో 2014 జనవరిలో దరఖాస్తులు పెట్టడంతో భూదాన్ బోర్డు వారు ప్రొసీడింగ్స్ ఇచ్చి లేఔట్ ఇచ్చారు. ఆ ప్రొసీడింగ్స్ అమల్లోకి తెచ్చి అక్కడ నివాసం ఉండటానికి భూదాన్ బోర్డు నుంచి పత్రాలు పొందిన పేదలందరికీ నివాస హక్కులు ఇవ్వాలని అధికారులను ఎన్నిసార్లు వేడుకున్నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీంతో సుమారు 400 పేదలు కుటుంబాలు 2018లో అక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. అది క్రమంగా ఇపుడు 1,000 కుటుంబాల నివాసాల వరకు వెళ్లింది. తమ హక్కులను కాలరాయొద్దంటూ ఈ పేదలు చాలాసార్లు కోర్టు మెట్లెక్కడంతో అధికారులు జోక్యం చేసుకోవద్దని న్యాయస్థానం చెప్పింది. కానీ కోర్టు స్పష్టమైన తీర్పు ఇవ్వకపోవడంతో ఆ పేదలు అక్కడే నివాసం ఉంటూ పొట్టకూటికోసం పట్టణంలో, చుట్టుపక్కల ప్రాంతాల్లో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పేదల ఇండ్లను కూలకొట్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ ఉండటానికి ఎవరికీ హక్కే లేదని అబద్ధాలు చెప్తున్నది. కానీ కనీస సౌకర్యాలు కల్పించాలని దరఖాస్తు చేసుకున్న 120 మందిలో 60 మందికి అధికారులు ఇంటి నంబర్లు ఎలా కేటాయించారు? మిగతా వారి ఇంటి నంబర్లు బ్లాకులో ఎందుకు ఉంచారు? ఈ వ్యవహారం జరిగిన వెంటనే కొంతమంది బాధితుల ఫోన్లకు ఇంటి పన్ను కట్టాలని సందేశాలు వచ్చాయి. అంటే అక్కడ నివాసం ఉన్న పేదలు నిబంధనల మేరకు హక్కును కలిగి ఉన్నట్టే కదా! ప్రభుత్వం కూలగొట్టిన ఇండ్ల పక్కనే ఎర్ర రంగుతో గుర్తులు వేసి, ఎవరూ అటు రావొద్దని చెప్పే ఇండ్లు కనపడుతాయి. కానీ ప్రభుత్వం స్థానికులను బలవంతంగా ఇండ్ల నుంచి వెళ్లగొట్టే కుట్ర చేసిందని అర్థమవుతున్నది. వెలుగుమట్ల ప్రజల జీవితాల్లో నాలుగు గంటల్లోనే చీకట్లు నింపిన రేవంత్ సర్కార్ తమది ప్రజా ప్రభుత్వం ఎట్లా గొప్పలు చెప్పుకుంటున్నదో. పేదల ఇండ్లను కూల్చిన తర్వాత అర్హులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు కట్టిస్తామని ఆ ప్రాంత మంత్రి పత్రికల ముందు, టీవీ చానళ్ల ముందు ప్రకటించారు. నిజంగా ఈ ప్రభుత్వానికి ఆ ఉద్దేశమే ఉంటే అక్కడే సర్వే చేసి అర్హులైన వారిని ఉంచి మిగతావారిని చట్టప్రకారం వెళ్లగొట్టే అవకాశం లేకపోయిందా? అనేది పెద్ద ప్రశ్న. ఇండ్లను కూలగొట్టడంతో కోట్ల రూపాయల విలువైన భూమిని కాపాడామని జిల్లా ఉన్నతాధికారులు ప్రకటిస్తున్నారు. అసలు ఆ భూమి పేద ప్రజల ప్రయోజనాల కోసం ఇచ్చినది. దాన్ని వ్యాపారకోణంలో మార్చి మాట్లాడుతుంటేనే ప్రభుత్వ పెద్దలు కుట్రపూరితంగా చేసిన చర్యగా కనపడుతున్నది. కూల్చివేసిన ఇండ్లలో ప్రస్తుతం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు రాస్తున్న పిల్లలు ఉన్నా, వారి పుస్తకాలు కూడా తీసుకునే అవకాశం కూడా అధికారులు కల్పించలేదు. తమ పుస్తకాలన్నీ ఆ శిథిలాల్లో ఉండిపోయాయని, తామిప్పుడు పరీక్షలు రాయలేక ఫెయిల్ అవుతున్నామని, ఇక తమ భవిష్యత్తు ఏమి కావాలని కన్నీరు పెడుతూ ప్రశ్నిస్తుంటే అధికారులు, పాలకులు ఏం సమాధానం చెప్తారు? వారిని పరీక్షలు రాయకుండా చేసి భవిష్యత్తు లో ఉన్నత విద్యను అభ్యసించే వీల్లేకుండా చేసిన ఈ ప్రభుత్వం వారి విద్యా హక్కును కాలరాసినట్టు కాదా? పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోయే పలువురు విద్యార్థులు చుట్టాల ఇండ్లలో తలదాచుకుంటున్నారు. వారి కండ్ల ముందే నేలమట్టమైన వారి ఇండ్ల కూల్చివేత దృశ్యం వారి మనసులను ఎంతగానో కలచివేస్తున్నది. ఇప్పు డు ఆ చిన్నారులు పరీక్షలమీద శ్రద్ధ పెట్టగలరా? 'ఇక్కడ ఉన్న పాపానికి అధికారుల చర్యల వల్ల మా పిల్లలను కస్తూర్బా గురుకులంలో చేర్చుకోవడం కూడా కాలేదు సార్' అంటూ కొంతమం ది తల్లిదండ్రులు బోరున విలపించారు. వారికి ఏ సమాధానం చెబుతుంది ఈ ప్రభుత్వం. భారత రాజ్యాంగం ఆర్టికల్ 21 ద్వారా జీవించే హక్కును కల్పించింది. జీవించే హక్కు అంటే కేవలం గాలి పీల్చి బతకడం మాత్రమే కాదు. గౌరవప్రదంగా జీవించడమని చాలా సందర్భాల్లో సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఆ గౌరవప్రదమైన జీవితంలో ఆహారం, బట్టలు, నివాసం ఈ మూడు కూడా అవసరమని స్పష్టం చేసింది. ఓల్గా టెల్లిస్ వర్సెస్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ కేసులో, చమేలీ సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ కేసులో కూడా రైట్ టు షెల్టర్ కూడా ఆర్టికల్ 21లో భాగమేనని స్పష్టం చేసింది. ఇక్కడ కూడు, గూడు, గుడ్డలను ధ్వంసం చేసి దేశ సర్వోత న్యాయస్థానం గౌరవప్రదమైన జీవనానికి ఇచ్చిన నిర్వచనాన్ని కూడా కాంగ్రెస్ పాలకులు ఖూనీ చేశారు. ఆర్టికల్ 19 (1) (ఇ) ప్రకారం.. దేశంలోని ప్రతి పౌరుడికి ఎక్కడైనా నివసించే హక్కు కల్పించింది. మరి నివాసమే లేనప్పుడు ఆ పౌరుడు తానెక్కడ నివసించగలడు. నివాసం లేనివారికి నివాసం కల్పించి ఆదుకోవాల్సిన ప్రభుత్వమే దుర్మార్గంగా ఇండ్లను భూముల రక్షణ పేరిట కూల్చివేయడం ప్రజల హక్కులను హరించినట్టుగానే భావించాల్సి వస్తున్నది. యాదృచ్ఛికమో..కాకతాళీయమో తెలియదు గానీ.. ఇదే ఖమ్మం జిల్లా ముదిగొండలో 2007లో భూమి లేని పేదలకోసం భూములు ఇవ్వాలని ఉద్యమం చేస్తే కాల్పులు జరిపి జనం ప్రాణాలు తీసింది అప్పటి కాంగ్రెస్ సర్కార్. మళ్లీ అదే కాంగ్రెస్ ప్రభుత్వం 19 ఏండ్ల తర్వాత ఇపుడు భూదాన్ భూముల్లో నివాసముంటున్న పేదల ఇండ్లను దౌర్జన్యంగా కూలగొట్టి వారి బతుకు మీద దెబ్బకొట్టింది. అప్పుడు కూడా ప్రభుత్వ భూములను విలువైనవని చెప్పి వ్యాపారులకు కట్టబెట్టడానికి ముందుకు వచ్చింది. ఇప్పుడు కూడా పేదలకు దక్కాల్సిన భూములను కోట్ల విలువైన భూములంటూ ఉద్దేశపూర్వకంగానే చేస్తున్నదని అర్థమవుతున్నది. భూములకు ఆర్థిక



పరిభాషనిచ్చి వ్యాపారులు, రియల్టర్ల కోసం పేదలను తరిమేసి తాము భూములను కాపాడుతున్నామంటే 'గద్దలు కోడిపిల్లల కావలి కాస్తున్న' కథలు చెప్పినట్టుగానే ఉంటుంది.

తామిప్పుడు పరీక్షలు రాయలేక ఫెయిల్ అవుతున్నామని, ఇక తమ భవిష్యత్తు ఏమి కావాలని కన్నీరు పెడుతూ ప్రశ్నిస్తుంటే అధికారులు, పాలకులు ఏం సమాధానం చెప్తారు? వారిని పరీక్షలు రాయకుండా చేసి భవిష్యత్తు లో ఉన్నత విద్యను అభ్యసించే వీల్లేకుండా చేసిన ఈ ప్రభుత్వం వారి విద్యా హక్కును కాలరాసినట్టు కాదా? పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోయే పలువురు విద్యార్థులు చుట్టాల ఇండ్లలో తలదాచుకుంటున్నారు. వారి కండ్ల ముందే నేలమట్టమైన వారి ఇండ్ల కూల్చివేత దృశ్యం వారి మనసులను ఎంతగానో కలచివేస్తున్నది. ఇప్పు డు ఆ చిన్నారులు పరీక్షలమీద శ్రద్ధ పెట్టగలరా? 'ఇక్కడ ఉన్న పాపానికి అధికారుల చర్యల వల్ల మా పిల్లలను కస్తూర్బా గురుకులంలో చేర్చుకోవడం కూడా కాలేదు సార్' అంటూ కొంతమం ది తల్లిదండ్రులు బోరున విలపించారు. వారికి ఏ సమాధానం చెబుతుంది ఈ ప్రభుత్వం. భారత రాజ్యాంగం ఆర్టికల్ 21 ద్వారా జీవించే హక్కును కల్పించింది. జీవించే హక్కు అంటే కేవలం గాలి పీల్చి బతకడం మాత్రమే కాదు. గౌరవప్రదంగా జీవించడమని చాలా సందర్భాల్లో సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఆ గౌరవప్రదమైన జీవితంలో ఆహారం, బట్టలు, నివాసం ఈ మూడు కూడా అవసరమని స్పష్టం చేసింది. ఓల్గా టెల్లిస్ వర్సెస్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ కేసులో, చమేలీ సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ కేసులో కూడా రైట్ టు షెల్టర్ కూడా ఆర్టికల్ 21లో భాగమేనని స్పష్టం చేసింది. ఇక్కడ కూడు, గూడు, గుడ్డలను ధ్వంసం చేసి దేశ సర్వోత న్యాయస్థానం గౌరవప్రదమైన జీవనానికి ఇచ్చిన నిర్వచనాన్ని కూడా కాంగ్రెస్ పాలకులు ఖూనీ చేశారు. ఆర్టికల్ 19 (1) (ఇ) ప్రకారం.. దేశంలోని ప్రతి పౌరుడికి ఎక్కడైనా నివసించే హక్కు కల్పించింది. మరి నివాసమే లేనప్పుడు ఆ పౌరుడు తానెక్కడ నివసించగలడు. నివాసం లేనివారికి నివాసం కల్పించి ఆదుకోవాల్సిన ప్రభుత్వమే దుర్మార్గంగా ఇండ్లను భూముల రక్షణ పేరిట కూల్చివేయడం ప్రజల హక్కులను హరించినట్టుగానే భావించాల్సి వస్తున్నది. యాదృచ్ఛికమో..కాకతాళీయమో తెలియదు గానీ.. ఇదే ఖమ్మం జిల్లా ముదిగొండలో 2007లో భూమి లేని పేదలకోసం భూములు ఇవ్వాలని ఉద్యమం చేస్తే కాల్పులు జరిపి జనం ప్రాణాలు తీసింది అప్పటి కాంగ్రెస్ సర్కార్. మళ్లీ అదే కాంగ్రెస్ ప్రభుత్వం 19 ఏండ్ల తర్వాత ఇపుడు భూదాన్ భూముల్లో నివాసముంటున్న పేదల ఇండ్లను దౌర్జన్యంగా కూలగొట్టి వారి బతుకు మీద దెబ్బకొట్టింది. అప్పుడు కూడా ప్రభుత్వ భూములను విలువైనవని చెప్పి వ్యాపారులకు కట్టబెట్టడానికి ముందుకు వచ్చింది. ఇప్పుడు కూడా పేదలకు దక్కాల్సిన భూములను కోట్ల విలువైన భూములంటూ ఉద్దేశపూర్వకంగానే చేస్తున్నదని అర్థమవుతున్నది.

# అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం


( పల్లె వెలుగు ) :



"పెట్టుబడిదారి వ్యవస్థ అంతులేని లాభాల కోసం ఆయుధాలను తయారుచేస్తుంది. వాటితో పాటు శవపేటికలు కూడా అమ్ముడు పోవాలని చూస్తుంది. అందులో కూడా లాభాలు గడించాలని యుద్ధాలను తెచ్చిపెడుతుంది" అంటాడు కార్ల్‌మార్క్స్. సామ్రాజ్యవాదుల రక్తపిపాస, పెట్టుబడి లాభాపేక్ష లేకుండా మానవాళి చరిత్రలో జరిగే యుద్ధాలు దాదాపు అరుదు. ఈ యుద్ధజ్వాలల్లో సామాన్యులే సమిధలవుతారు. ఇప్పుడు అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ మీద దాడులు చేయడాన్ని చెప్పవచ్చు. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు అంతకంతకు తీవ్రమవుతున్నాయి. గంటగంటకూ పరిస్థితి మారిపోతుంది. యుద్ధోన్మాదంతో చెలరేగుతున్న అమెరికా, ఇజ్రాయిల్‌ను నియంత్రించేందుకు ఇరాన్ ప్రతిఘటన దాడులు చేస్తోంది. ఈ సందర్భంగా ఎప్పుడు ఏ యుద్ధం వచ్చినా గుర్తుకు వచ్చే కవిత– "యుద్ధం ముగుస్తుంది. నాయకులు షేక్‌హాండ్స్ ఇచ్చుకుంటారు. నవ్వుతూ ఫొటోలు దిగుతారు. ఒక ముసలితల్లి అమరుడైన యుద్ధవీరుడి కోసం ఎదురుచూస్తుంది. ఒక వివాహిత తనభర్త కోసం ఎదురుచూస్తోంది. పిల్లలు వీర యోధుడైన తమ తండ్రి కోసం ఎదురుచుస్తారు. మన దేశాన్ని ఎవరు అమ్మారో నాకు తెలియదు. కానీ, దీని మూల్యం చెల్లించే వారిని మాత్రం నేను చూశాను" మహమ్మద్ డార్విష్ (పాలస్తీనా కవి) స్వప్నాలు ఛిద్రమైడ బతుకులు అస్తవ్యస్తమైడ శిథిలమైడ రోడ్డున పడ్డ బాధితులు ఎందరో! ఇంత జరిగినా కూడా మానవాళికి ముప్పు తొలగిందా? అంటే లేదనే చెప్పాలి. సామ్రాజ్యవాదం బరితెగింపే దీనికి కారణం. వ్యక్తిగత లాభాపేక్షతో, యుద్ధాలను తెచ్చిపెట్టుకొని, ఎన్నో ఏళ్లుగా మానవుడు సాధించిన ప్రగతి,నాగరికతలను మన చేతులతో మనమే నాశనం చేసుకుంటున్నాం. అణుబూచిని కారణంగా చూపి అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్‌పై దాడులకు తెగబడ్డారు. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమైనీ ప్రాణాలు కోల్పోయారు. ఆయనతో పాటు కుటుంబ సభ్యులు, రక్షణ మంత్రి, మరో 44 మంది ఆర్మీ కీలక అధికారులు మరణించారు. ప్రతిగా ఆత్మ రక్షణలో భాగంగా ఇరాన్ అమెరికా, ఇజ్రాయిల్ పశ్చిమాసియాలోని సైనిక స్థావరాలపై భీకర దాడులు జరిపింది. దీంతో ప్రపంచమంతా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. శాంతి ఒప్పందాలు జరగని పక్షములో ప్రపంచం మరో పెనుముప్పును ఎదుర్కొక తప్పదు. ఇప్పటికే పచ్చిమాసియా అగ్నిగుండంగా మారింది. అమాయక ప్రజలు ముఖ్యంగా పసిపిల్లలు ఈ యుద్ధంలో చనిపోతున్నారు. ఇప్పటివరకు ఈ రెండేళ్లలో ఇజ్రాయిల్ మధ్య ప్రాచ్యంలోని వివిధ దేశాలపై వేల సంఖ్యలో దాడులు చేసింది. అమెరికా గత 132 సంవత్సరాలుగా ముఖ్యంగా రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ 'వస్తాదు'గా తయారై ఆధిపత్యం ప్రదర్శిస్తున్నది. భద్రత,స్వేచ్ఛ పేరుతో ఇతర దేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకుని, ఆ దేశాలలో తమను వ్యతిరేకించే పాలకులను తొలగించడంతో పాటు, ఆ దేశాల్లో కల్లోలాలు సృష్టిస్తున్నది. 2025లో వెనిజులా అధ్యక్షుడిని ఖైదు చేయటం వరకు అదే ధోరణి. అదే బలుపు. అదే ఆధిపత్యం. 1893లో హవాయిలో రాచరికాన్ని కూలదోయటం మొదలు 2023లో ఇరాక్‌లో సద్దాం హుస్సేన్‌ను పదవి నుండి తొలగించి, చంపటం, ఆఫ్ఘనిస్తాన్, సిరియా, పాలస్తీనా పరిణామాలు మొత్తంగా అమెరికా ఇతర దేశాలలో సైనికు జోక్యం చేసుకున్న సందర్భాలు 150కి పైగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా కన్ను పశ్చిమాసియాపై పడింది. అక్కడ ఉన్న చమురు, ఇతర వనరులు దోచుకోవటం లక్ష్యంగా పెట్టుకొని, పశ్చిమ ఆసియాలో తన కీలుబొమ్మ దేశంగా పాలస్తీనా భూభాగాలను ఆక్రమించి, 1948లో ఇజ్రాయిల్ అనే 'టెర్రరిస్ట్' దేశాన్ని ఏర్పాటు చేసింది. అప్పటినుండి పశ్చిమ ఆసియాలో రక్తపాతం సృష్టిస్తున్నది. పాలస్తీనాలో జాతి హననానికి కూడా కారణమైంది. ఇది అమెరికా రక్తచరిత్ర. పశ్చిమాసియాలో ముడి చమురు,ఆయిల్, గ్యాస్ లాంటి ఖనిజ వనరులు కలిగి ఉండటం, మంచి రవాణా మార్గాలు ఉండటం కారణంగా, ఈ ప్రాంతం ప్రపంచంలోకెల్లా అతిపెద్ద మార్కెట్‌గా ఎదిగింది. ఎగుమతి దిగుమతులకు, ప్రపంచ వాణిజ్యానికి ఆయువుపట్టుగా ఉంది. దీని ప్రాముఖ్యత రిత్యా అమెరికా తన రాజకీయ ఆర్థిక అవసరాలు తీర్చుకోవటం కోసం ఈ మారణకాండను సృష్టిస్తున్నది. అమెరికా ప్రభుత్వం విదేశాలలో తనకు ఏమాత్రం అధికారం లేనిచోట తన అవసరాల కోసం, తనకు అనుకూల ప్రభుత్వాలను సృష్టించుకుని, పరాయి దేశాల మీద, ప్రభుత్వ నేతల మీద, ఆ దేశ ప్రజల మీద,ప్రజా సంస్కృతుల మీద దాడులు, యుద్ధాలు చేస్తోంది. అలాగే ఆయా దేశాల సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను చిన్నాభిన్నం చేస్తుంది. అసలు అమెరికా పాలకుల విదేశాంగ నీతే అది. ఇతర దేశాలు, ప్రాంతాలు తమ రాజకీయ, ఆర్థిక అవసరాలు తీర్చాలని అనుకునే విదేశాంగ నీతి అమెరికాది. ఇదంతా బహుళజాతి సంస్థల, సామ్రాజ్యవాదం రాజకీయ ప్రయోజనాలు కాపాడే వ్యూహం. ప్రపంచంలో మరేదేశం ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదు. ప్రపంచంలోని వనరులు, సంపద మొత్తం అమెరికన్ బడా బాబులకు దక్కాలి. భూగోళం మీద ఏ మూలైన మనిషి నెత్తురు, చెమట సంపదగా మారి అది డాలర్‌గా వారి చెంతకు చేరాలనేదే అమెరికన్ కుటీల రాజనీతి. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదం మూడు శతాబ్దాలలో కూలిపోయింది ఏమోగానీ, ఎప్పటికీ కూలిపోని రవి అస్తమించని అమెరికన్ కార్పొరేట్ సామ్రాజ్యాన్ని నెలకొల్పి కాపాడాలి– అందుకోసం ప్రపంచం మీద ఎంత ఆకలిని, రోగాన్ని, దు:ఖాన్ని, అసమానతలను, దోపిడీని, పీడనను హింసను రుద్దినా అదంతా అమెరికా విదేశాంగ నీతి అవుతుంది. ఈ దుర్మార్గం కోసం అమెరికా పాలకులు ఎంతో ఖర్చు చేస్తారు. ఎంతో నీచమైన ఆయుధాల వ్యాపారం చేస్తారు. ఈ ఆయుధాలు అమ్ముకోవడం కోసం దేశాల మధ్య యుద్ధాలు సృష్టిస్తారు. ఆయుధాల ఉత్పత్తి ఇక్కడ ప్రధాన పరిశ్రమ. అమెరికాను ఆయుధాల వ్యాపారులు శాసిస్తారు. ఎగుమతి దిగుమతులకు, ప్రపంచ వాణిజ్యానికి ఆయువుపట్టుగా ఉంది. దీని ప్రాముఖ్యత రిత్యా అమెరికా తన రాజకీయ ఆర్థిక అవసరాలు తీర్చుకోవటం కోసం ఈ మారణకాండను సృష్టిస్తున్నది. అమెరికా ప్రభుత్వం విదేశాలలో తనకు ఏమాత్రం అధికారం లేనిచోట తన అవసరాల కోసం, తనకు అనుకూల ప్రభుత్వాలను సృష్టించుకుని, పరాయి దేశాల మీద, ప్రభుత్వ నేతల మీద, ఆ దేశ ప్రజల మీద,ప్రజా సంస్కృతుల మీద దాడులు, యుద్ధాలు చేస్తోంది. అలాగే ఆయా దేశాల సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను చిన్నాభిన్నం చేస్తుంది. అసలు అమెరికా పాలకుల విదేశాంగ నీతే అది. ఇతర దేశాలు, ప్రాంతాలు తమ రాజకీయ, ఆర్థిక అవసరాలు తీర్చాలని అనుకునే విదేశాంగ నీతి అమెరికాది. ఇదంతా బహుళజాతి సంస్థల, సామ్రాజ్యవాదం రాజకీయ ప్రయోజనాలు కాపాడే వ్యూహం. ప్రపంచంలో మరేదేశం ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదు. ప్రపంచంలోని వనరులు, సంపద మొత్తం అమెరికన్ బడా బాబులకు దక్కాలి. భూగోళం మీద ఏ మూలైన మనిషి నెత్తురు, చెమట సంపదగా మారి అది డాలర్‌గా వారి చెంతకు చేరాలనేదే అమెరికన్ కుటీల రాజనీతి. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదం మూడు శతాబ్దాలలో కూలిపోయింది ఏమోగానీ, ఎప్పటికీ కూలిపోని రవి అస్తమించని అమెరికన్ కార్పొరేట్ సామ్రాజ్యాన్ని నెలకొల్పి కాపాడాలి– అందుకోసం ప్రపంచం మీద ఎంత ఆకలిని, రోగాన్ని, దు:ఖాన్ని, అసమానతలను, దోపిడీని, పీడనను హింసను రుద్దినా అదంతా అమెరికా విదేశాంగ నీతి అవుతుంది. ఈ దుర్మార్గం కోసం అమెరికా పాలకులు ఎంతో ఖర్చు చేస్తారు. ఎంతో నీచమైన ఆయుధాల వ్యాపారం చేస్తారు. ఈ ఆయుధాలు అమ్ముకోవడం కోసం దేశాల మధ్య యుద్ధాలు సృష్టిస్తారు. ఆయుధాల ఉత్పత్తి ఇక్కడ ప్రధాన పరిశ్రమ. అమెరికాను ఆయుధాల వ్యాపారులు శాసిస్తారు.అమెరికా నాటో కూటమి ద్వారా నిరంతరం యుద్ధాలు జరిగేటట్లు చేస్తారు. పేద ప్రజల రక్తంతో హోలీ ఆడుకుంటారు. ఇంత నీచమైన ఈ ప్రవృత్తి సామ్రాజ్యవాద సంస్కృతిది అని మనం గ్రహించాలి. నేడు పశ్చిమాసియాలో ప్రతి అంగుళం ప్రజల రక్తం,కన్నీరుతో తడిసింది. పాలస్తీనా ప్రజలు తమ మాతృభూమిలోనే నిర్వాసితులుగా మారి, జన్మభూమి విముక్తి కోసం పోరాడుతున్నారు ఈ పాపం అమెరికాదే. పాలస్తీనా జాతి హననం పట్ల ప్రపంచ పౌరసమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న లెక్కచేయ కుండా రక్తపాతం సృష్టిస్తుంది. ఇంత విధ్వంసానికి కారణమైన సామ్రాజ్యవాదం నశించాలి. సోషలిస్టు పోరాటాలు విజయవంతమై, సోషలిస్ట్ ఆర్థిక వ్యవస్థలు ఏర్పడటమే మానవాళి విముక్తికి మార్గం.

# అప్పుల కుప్పగా రాష్ట్రం-కాంగ్రెస్ ఇల్లెక్కి కూసింది

( పల్లె వెలుగు ) :



వెయ్యి అబద్ధాలాడి అయినా ఒక పెండ్లి చెయ్యాలని పెద్దలు చెప్పారు. కానీ అధికారం కోసం కాంగ్రెస్ నానా అబద్ధాలు చెప్పింది. అందులో ప్రధానమైనది రాష్ట్ర అప్పులు. రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారంటూ అసత్య ప్రరా కాంగ్రెస్ ఇల్లెక్కి కూసింది. అయితే, కేసీఆర్ హయాంలో చేసిన అప్పుతో నిర్మాణాత్మకంగా ఖర్చు చేసి ఉత్పాదకత పెంచారు. వెయ్యి అబద్ధాలాడి అయినా ఒక పెండ్లి చెయ్యాలని పెద్దలు చెప్పారు. కానీ అధికారం కోసం కాంగ్రెస్ నానా అబద్ధాలు చెప్పింది. అందులో ప్రధానమైనది రాష్ట్ర అప్పులు. రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారంటూ అసత్య ప్రరా కాంగ్రెస్ ఇల్లెక్కి కూసింది. అయితే, కేసీఆర్ హయాంలో చేసిన అప్పుతో నిర్మాణాత్మకంగా ఖర్చు చేసి ఉత్పాదకత పెంచారు. వ్యవసాయాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకుపోయి రాష్ట్రాన్ని ధాన్యాగారంగా మార్చారు. సంపదను పెంచడం, ప్రజలకు పంచడం అనే విధానం అవలంబించే నేత పాలన సాధించిన విజయం అది. కానీ అప్పు చేయడమే తప్పు అన్నట్టుగా నానా యాగీ చేసినవారు రెండేండ్లలో తలకు మించిన భారం తెచ్చిపెట్టారు. అప్పు చేసి పప్పుకూడులో రికార్డులు బద్దలు కొట్టారు. కానీ చేసిన పని శూన్యం. మరి చేసిన అప్పులు ఏమయ్యాయి? అంటే సర్కార్ దగ్గర సమాధానం లేదు, రాదు. చేతకాని, చేవలేని పాలన ఫలితం ఇది. గత పదిమాసాల కాలంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. సర్కార్ నిర్వాకానికి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక నిలువుటద్దం పట్టింది. ప్రభుత్వం చూపుతున్న ఆదాయ లెక్కల్లో ప్రధాన వాటా అప్పులదే. బడ్జెట్‌లో ప్రతిపాదించిన రాష్ట్ర వార్షిక ఆదాయం రూ.2,84,837 కోట్లు. అందులో పదినెలల్లో వచ్చింది 72 శాతమే కావడం గమనార్హం. గత పది నెలల్లో రాష్ట్రానికి సమకూరిన ఆదాయం రూ.2,07,558 కోట్లు, అయితే అందులో రూ.1,26,293 కోట్లు మాత్రమే పన్నుల ఆదాయం. గత బడ్జెట్‌లో ప్రతిపాదించిన ఆదాయంలో 60 శాతం మాత్రమే వచ్చిందంటే రాష్ట్ర ప్రభుత్వం పనితీరు ఎంత దారుణంగా ఉన్నదో తేటతెల్లం అవుతున్నది. సమారు రూ.70 వేల కోట్ల ఆస్తులను అమ్మడం ద్వారా లేదా అప్పులు చేయడం ద్వారా సమకూర్చుకున్నారు. అంటే అప్పులు చేయందే పూటగడవని దీన పరిస్థితికి రాష్ట్ర ప్రభుత్వం చేరుకున్నది. పరులు అప్పు చేస్తే తప్పు, మనం చేస్తే ఒప్పు అనేది కాంగ్రెస్ విధానంగా కనిపిస్తున్నది. ఆదాయం పెరుగకపోగా వెనుకతట్టు పట్టింది. మరోవైపు అప్పులు మాత్రం బడ్జెట్‌లో ప్రతిపాదించిన దానికంటే 130 శాతం పెరగడమే అందుకు నిదర్శనం. ఇది భావితరాలను రుణాల వలయంలోకి నెటివేయడం తప్ప మరోటి కాదు. హామీల అమలు ఊసు లేదు. ప్రాజెక్టుల జాడలేదు. అభివృద్ధి కుంటుపడుతున్నది. అప్పులు మాత్రం కుప్పలుతెప్పలుగా పెరిగిపోతున్నాయి. అధికారంలోకి వచ్చిన మొదటి పది నెలల్లోనే కాంగ్రెస్ సర్కార్ రూ.75 వేల కోట్ల అప్పు తెచ్చింది. ఉమ్మడి రాష్ట్రంలో ఏర్పాటైన అన్ని ప్రభుత్వాలు కలిపి చేసిన అప్పు రూ.72,658 కోట్లే. ఇక కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులపై అవాకులు, చవాకులు చాలానే పేలారు కాంగ్రెస్ నేతలు. రూ.6 లక్షల కోట్లు, రూ.7 లక్షల కోట్లు అంటూ ఊదరగొట్టారు. 2024 మార్చి వరకు 31 వరకు కేసీఆర్ హయాంలో చేసిన అప్పు అక్షరాలా మూడున్నర లక్షల కోట్లు మాత్రమేనని కేంద్రం పార్లమెంటు సాక్షిగా తేల్చిచెప్పింది.

# మిలన్ 2026 ఇరకాటంలో భారత్




మనదేశం నిర్వహించిన మిలన్ 2026 నౌకాదళ విన్యాసాలకు హాజరైన 74దేశాలలో ఇరాన్ ఒకటి. విశాఖలో ఫిబ్రవరి 15 నుంచి 26వ తేదీ వరకు జరిగిన కార్యక్రమంలో పాల్గొని స్వదేశానికి పయనమైన ఐరిస్‌దేనా అనే దాని యుద్ధనౌకను శ్రీలంక సమీపంలో ఎలాంటి హెచ్చరికలు లేకుండా జలాంతర్గామి టార్పెడోతో దాడిచేసి ముంచివేసింది. ఆ నౌకలో ఉన్న 130 మంది నావికుల్లో బతికిన వారు 32మందే. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అనేక యుద్ధాలు జరిగాయి, కానీ, ఏ ఒక్కదానిలోనూ ఇలా టార్పెడోతో మరోదేశ నౌకను ముంచిన ఉదంతం లేదు. ఈ దాడితో ఇరాన్ మీద జరుపుతున్న యుద్ధాన్ని మన ప్రధాని నరేంద్రమోడీ జిగినీదోస్తు డోనాల్డ్ ట్రంప్ మనపెరటి తోట హిందూ మహా సముద్రంలోకి తెచ్చినట్లయింది. ఇది మనకు ఆందోళన కలిగించటమే కాదు, గర్హనీయం కూడా. అయినా సరే మన ప్రధాని నోరు మెదపరు. ఖండించే ధైర్యం 56 అంగుళాల ఛాతీకి లేకపోయినా కనీసం ఈ ఉదంతం పట్ల ఎలాంటి ఆందోళన కూడా వెల్లడించకపోవటాన్ని ఏమనాలి? విశాఖలో జరిగిన విన్యాసాలకు ఇరాన్ నౌక వచ్చింది మన ఆహ్వానం మీద తప్ప యుద్ధానికి కాదు. అమెరికాను కూడా ఆహ్వానించాం, విశాఖ వచ్చిన ఇరాన్ నౌకను తిరుగు ప్రయాణంలో పేల్చివేయాలన్న దుష్ట నిర్ణయానికి ముందే వచ్చిన కారణంగానే తన నౌకలకూ అదే పరిస్థితి ఎదురు కావచ్చనే దూరాలోచనతో విశాఖకు కేవలం కొందరు అధికారులను తప్ప నౌకలను పంపలేదని తేలిపోయింది. దీన్ని మన ముసలి జేమ్స్ బాండ్ అజిత్ దోవల్ పసిగట్టి అతిథిని హెచ్చరించటంలో విఫలమైనట్లు కనిపిస్తోంది. యుద్ధాలు, ఉద్రిక్తతలు తలెత్తినపుడు శత్రుదేశాలకు చెందిన నౌకలు తమ జలాల్లోకి అనుమతి లేకుండా ప్రవేశిస్తే హెచ్చరికలు చేయటం, ఉల్లంఘిస్తే పేల్చివేతకు పాల్పడవచ్చు. కానీ, అంతర్జాతీయ జలాల్లో ఉన్నపుడు అది కూడా కొన్ని వేల కిలోమీటర్ల దూరంలో మరొక ఖండంలోని ఒక నౌకను అమెరికా పేల్చివేయటం అంతర్జాతీయ సూత్రాలకు విరుద్ధం. భారతీయ విలువలు, సాంప్రదాయాలను తాము మాత్రమే పాటిస్తున్నట్లు కాషాయ నేతలు చెప్పుకుంటారు.తమ్ముడు తనవాడైనా ధర్మం ధర్మమే అన్న సూక్తి ప్రకారం ఎవరు తప్పు చేసినా చెప్పాలా వద్దా? అందులోనూ ప్రపంచ రాజకీయాల్లో ఒక ప్రముఖ పాత్ర పోషించాలని భావిస్తున్న నేతలు పరీక్షా సమయం వచ్చినపుడు మౌనంగా ఉంటే మిగతా దేశాలు మనవైపు చూస్తాయా? మనకు అత్యంత సమీపంలోకి అమెరికా జలాంతర్గామి వచ్చి మన అతిథి నౌకను పేల్చివేయటాన్ని నిరోధించటంలో మనం ఎందుకు విఫలమయ్యాం? పరిస్థితులు తారు మారైతే ఇలా వచ్చి అలా మన మీద దాడి చేస్తే పరిస్థితి ఏమిటి? పాకిస్థాన్ జలాంతర్గాములు వచ్చినా ఇంతేనా? రెండవది తెలిసి ఉంటే మనకు ఇబ్బంది కలిగించే దాడి నివారణకు మోడీ ఎందుకు పూనుకోలేదు! ఇలా ఎన్నో అనుమానాలు, సందేహాలు. ఈ నేపథ్యంలోనే మన నౌకాకేంద్రాలను అమెరికా వినియోగించుకుంటున్నదనే ప్రచారం వైరల్ అయింది. రాచపీనుగ ఒంటరిగా పోదన్నట్లు డోనాల్డ్ ట్రంప్ సాధ్యమైనంత మందిని తనతో తీసుకుపోయేందుకు ఒక ఎత్తుగడగా శ్రీలంక వద్ద నౌకను పేల్చివేయించి ఉండవచ్చు. ఇలాంటి వాడా మనకు మిత్రుడు! మనలను ఇంకా మిత్రదేశంగానే పరిగణిస్తున్న కారణంగా ఇరాన్ సున్నితంగా "భారత నౌకాదళ అతిథి"గా వచ్చిన తమ నౌకను పేల్చివేసినట్లు వర్ణించింది. మీ వైఖరి ఏమిటో తేల్చుకోవాలి, చెప్పాలన్న అంతరార్థం కూడా దీనిలో ఇమిడి ఉంది. అమెరికా–ఇజ్రాయిల్ పన్నిన వలలో చిక్కుకోవద్దని గల్ఫ్‌దేశాలను హెచ్చరిస్తూ సౌదీ అరేబియా మీడియా సంపాదకులలో ఒకడైన అద్వాన్ ఆల్ ఆహమరీ చేసిన వ్యాఖ్యలు ఎవరికైనా వర్తిస్తాయి. భారత్ ఆతిథ్యమిచ్చిన విన్యాసాలకు హాజరై తిరిగి వెళ్తున్న నౌకను పేల్చివేయటం ద్వారా మన ఇరుగుపొరుగును యుద్ధ ప్రాంతంలోకి సమర్థవంతంగా అమెరికా నెట్టిందని రక్షణ వ్యవహారాల నిపుణుడు బ్రహ్మ చెలానే చేసిన వ్యాఖ్యలను కొట్టిపారవేయలేము. దాడి జరిగింది మన జలాల్లో కాదు కదా మనకేం బాధ్యత ఉంటుంది అని తెలివిగా తర్కాన్ని ప్రదర్శించ వచ్చు. హిందూమహా సముద్రం మన పెరటితోట వంటిది, అక్కడ జరిగే ప్రతిపరిణామం మనల్ని ఏదో విధంగా ప్రభావితం కావిస్తుంది. అదే అమెరికా, చైనా తీరంలో అలాంటి పనులు చేస్తే అవి ఊరుకుంటాయా ? మౌనంగా ఉన్నారంటూ గత కొద్ది రోజులుగా తీవ్రమైన విమర్శలు రావటంతో నరేంద్ర మోడీ తొలిసారిగా నోరు విప్పారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో కలసి గురువారం నాడు సంయుక్త పత్రికా గోష్టిలో మాట్లాడుతూ మిలిటరీ ఘర్షణలు ప్రపంచ సమస్యలను పరిష్కరించలేవంటూ సుభాషితం చెప్పారు. మంచిదే ఈ మాత్రానికి ఆ చెప్పేదేదో ఇరాన్‌పై దాడులను ప్రారంభించిన వెంటనే తానే స్వయంగా చెప్పి ఉండవచ్చు, ఒక చిన్నదేశాధినేత తోడు లేకుండా ఎందుకు మాట్లాడలేకపోయారు! మీ వైఖరి ఏమిటో తేల్చుకోవాలి, చెప్పాలన్న అంతరార్థం కూడా దీనిలో ఇమిడి ఉంది. అమెరికా–ఇజ్రాయిల్ పన్నిన వలలో చిక్కుకోవద్దని గల్ఫ్‌దేశాలను హెచ్చరిస్తూ సౌదీ అరేబియా మీడియా సంపాదకులలో ఒకడైన అద్వాన్ ఆల్ ఆహమరీ చేసిన వ్యాఖ్యలు ఎవరికైనా వర్తిస్తాయి. భారత్ ఆతిథ్యమిచ్చిన విన్యాసాలకు హాజరై తిరిగి వెళ్తున్న నౌకను పేల్చివేయటం ద్వారా మన ఇరుగుపొరుగును యుద్ధ ప్రాంతంలోకి సమర్థవంతంగా అమెరికా నెట్టిందని రక్షణ వ్యవహారాల నిపుణుడు బ్రహ్మ చెలానే చేసిన వ్యాఖ్యలను కొట్టిపారవేయలేము. దఅదే విధంగా హత్యకు గురైన ఖమేనికి సంతాపం తెలుపుతూ గురువారం నాడు మన విదేశాంగశాఖ ప్రతినిధి ఇరాన్ రాయబార కార్యాలయానికి వెళ్లి సంతాప పుస్తకంలో సంతకం చేసి వచ్చారు. ఇది మనకు ఆందోళన కలిగించటమే కాదు, గర్హనీయం కూడా. అయినా సరే మన ప్రధాని నోరు మెదపరు. ఖండించే ధైర్యం 56 అంగుళాల ఛాతీకి లేకపోయినా కనీసం ఈ ఉదంతం పట్ల ఎలాంటి ఆందోళన కూడా వెల్లడించకపోవటాన్ని ఏమనాలి? ఇదీ అంతే, హత్యను ఖండించటానికి నోరు రాలేదు సరే, సంతాపం తెలపటానికి కూడా ఇంత తటపటాయింపా? కొంపదీసి దీనికీ అమెరికా అనుమతి కోసం ఆగారా అని ఎవరైనా అంటే తప్పుపట్టగలమా?

## అమెరికా రక్తచరిత్ర -అలిగిన ట్రంప్



